# వాస్తవం

డెయిలీ. కామ్

డిజిటల్ పత్రిక

ఉన్నది ఉన్నట్లుగా

బుధవారం

04.02.2026

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి


## ఆ ఇద్దరూ..! ఇద్దరే...!

ఏళ్ళు గడుస్తున్నా అక్కడే

పదోన్నతులు డోంట్ కేర్

ఎంజీఎంలో సర్వత్రా చర్చ

3




ప్రభుత్వం చెబుతున్నట్లుగా అక్రిడేషన్ ఉంటేనే జర్నలిస్టు అని చెప్పడాన్నే గొప్ప నిర్ణయంగా కొద్దిసేపు అనుకుందాం.మరి ఆ మీడియాలు, అక్రిడేషన్లు ఉన్న పత్రికలు చేస్తున్నదేంటి? అన్ని తప్పుడు వార్తలు,బురద జర్నలిజమే కదా?

# అక్రిడేషన్ యూనివర్సిటీ పట్టానా?

అమెరికా అధ్యక్షుడిగా ఉండటంకన్నా ఓ పత్రికకు సంపాదకుడిగా ఉండటమే గౌరవంగా భావిస్తానని ఆ దేశ మాజీ అధ్యక్షులు ఒకరు అన్నారంటే పత్రికా వ్యవస్థకున్న గొప్పదనం ఏంటో తెలిసిపోతుంది. ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడే మీడియా ప్రజాస్వామ్యానికి కావలిగా ఉండటంలో తనకు మరే వ్యవస్థ సాటిరాదని పలుమార్లు నిరూపించింది.

- అక్రిడేషన్ అనేది రాయితీ కార్డు మాత్రమే
- జర్నలిస్టులని గుర్తించే పట్టా కానే కాదు
- నిజాలు రాసేవారంతా జర్నలిస్టులే
- చిన్నపెద్ద అనేది సిండికేట్ల సృష్టే
- జర్నలిస్టు ఔనో కాదో తేల్చాల్సింది పత్రిక ఎడిటర్లు,యాజమాన్యాలే




4లో..







ఓ పత్రికకు లేదా మీడియాకు ఎవరు రిపోర్టర్లుగా ఉండాలనేది నిర్ణయించేది ఆ పత్రిక ఎడిటర్ లేక యాజమాన్యమే. అంతే తప్ప మరే వ్యక్తో వ్యవస్తో, అధికారికో జర్నలిస్టులను గుర్తించే హక్కు లేదు. ఎవరు జర్నలిస్టు? ఎవరు నకిలీ? అనేది ప్రశ్న వేయాల్సి వస్తే నిజాలు రాసేవారంతా పాత్రికేయులే. సామాజిక స్పృహ ఉండి ప్రజాసమస్యల మీద స్పందించి కలం పట్టేవారంతా ముమ్మాటికీ నిఖార్సయిన పాత్రికేయులే. ఇలాంటివారికి అక్రిడేషన్‌తో సంబంధం లేదు. ప్రభుత్వం ఇచ్చే రాయితీలు తీసుకుంటే ఎక్కడ తమ రాతల్లో పక్షపాతానికి అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో అక్రిడేషన్‌కి దరఖాస్తు చేయనివారు ఇప్పటికీ ఎందరో గొప్ప పాత్రికేయులు ఉన్నారు. దశాబ్దాలపాటు కలాన్ని నమ్ముకున్న ప్రజాప్రయోజనమే లక్ష్యంగా పనిచేస్తూ సొంత మీడియాలు ఏర్పాటు చేసుకున్న సీనియర్ పాత్రికేయులు ఎందరికో నేటికీ అక్రిడిటేషన్లు లేవు. అంటే వీరందరికి అక్రిడేషన్లు లేవు కావున వీరంతా జర్నలిస్టులు కాదని, వారంతా నకిలీ విలేకర్లని చెప్పడం నిజంగా సిగ్గు చేటు.

## తీర్పుల్లో జాప్యం ఓ రుగ్మత

**వాదనలు పూర్తయ్యాక వాయిదాలా?**

**సుప్రీంకోర్టు అసంతృప్తి**

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 3:**

హైకోర్టులో వాదనలన్నీ విన్న తరువాత జడ్జీలు తీర్పులను నెలల తరబడి వాయిదా వేస్తుండడాన్ని సుప్రీంకోర్టు తప్పుపట్టింది. దీన్ని 'గుర్తించదగ్గ రుగ్మత'గా అభివర్ణించింది. ఝార్ఖండ్ హైకోర్టు డిసెంబరు నాలుగో తేదీన ఓ రిట్ పిటిషన్‌ను డిస్మిస్ చేసినా అందుకు సంబంధించిన తీర్పును మాత్రం ఇంతవరకు వెలువరించలేదు. దీనిపై దాఖలైన వ్యాజ్యంపై ప్రధాన జస్టిస్ సూర్యకాంత్ ఆధ్వర్యంలోని త్రిసభ్య ధర్మాసనం విచారణ జరిపింది. సీజేఐ స్పందిస్తూ 'జడ్జీల్లో కొందరు తీవ్రంగా శ్రమించి 10–15 కేసులపై విచారణ జరుపుతారు. తీర్పులను వాయిదా వేస్తారు. ఇంకొందరు విచారణ జరిపినా తీర్పులు మాత్రం ఇవ్వరు. మరికొందరు ఉంటారు...వాదనలు పూర్తి చేసినా తదుపరి విచారణ ఉందంటూ కేసును వాయిదా వేస్తారు. ఇది గుర్తించదగ్గ రుగ్మత. న్యాయ వ్యవస్థకు సవాలులాంటిది. దీన్ని అరికట్టాల్సి ఉంది. ఈ సమస్యపై త్వరలో జరగనున్న హైకోర్టు ప్రధాన న్యాయమూర్తుల సమావేశంలో చర్చిస్తాం' అని పేర్కొన్నారు. ప్రస్తుత కేసులో వచ్చే వారం చివరిలోగా తీర్పును వెల్లడించాలని ఆదేశించారు.



## ఏడేళ్లలో 7,400 మంది నక్సలైట్ల అరెస్టు : కేంద్రం

**న్యూఢిల్లీ ఫిబ్రవరి 3:** గత ఏడేళ్లలో 7,400 మందికి పైగా నక్సలైట్లను అరెస్టు చేశామని, 5,880 మంది సరెండర్ అయ్యారని కేంద్ర ప్రభుత్వం మంగళవారం లోక్‌సభలో వెల్లడించింది. గత దశాబ్దన్నర కాలంలో వామపక్ష తీవ్రవాద ప్రేరేపిత హింస ఘటనలు 88 శాతం తగ్గుముఖం పట్టాయని పేర్కొంది. 2010లో 1,936 ఘటనలు చోటుచేసుకోగా, 2025లో 234 మాత్రమే జరిగాయని తెలిపింది. ఈ మేరకు హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. భద్రతా బలగాలు 2025లో 364 మంది నక్సలైట్లను హతమార్చాయని, 1,022 మందిని అరెస్టు చేశాయని, 2,337 మంది సరెండర్ అయ్యారని తెలిపారు.



గుడులు, ఆస్పత్రులు, బడుల వద్ద

## 'నాన్‌వెజ్' వద్దు

**విధానం రూపొందించాలని హైకోర్టు సూచన**



**హైదరాబాద్, ఫిబ్రవరి 3 :**

ఆలయాలు, విద్యా సంస్థలు, ఆస్పత్రుల నుంచి 100 మీటర్లలోపు మాంసం, నాన్‌వెజ్ ఆహార పదార్థాలు విక్రయించకుండా ఓ విధానాన్ని రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వానికి హైకోర్టు సూచించింది. భక్తుల మనోభావాలు, ప్రశాంతత, పరిశుభ్రత, శాంతిభద్రతలు, ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకొని మార్గదర్శకాలు తయారు చేయాలని మున్సిపల్, హోంశాఖ ముఖ్య కార్యదర్శులకు స్పష్టం చేసింది. మాంసం విక్రయ కేంద్రాల ప్రారంభానికి సంబంధిత పోలీస్ స్టేషన్ నుంచి నిరభ్యంతర పత్రం(ఎన్‌వోసీ) పొందాలనే నిబంధనను చేర్చాలని సూచించింది. నాలుగు వారాల్లో ఈ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపింది. హైదరాబాద్ రెడ్‌హిల్స్‌లో తన వ్యాపారాన్ని జీహెచ్‌ఎంసీ ఖైరతాబాద్‌జోన్ డిప్యూటీ కమిషనర్, నాంపల్లి పీఎస్ ఎస్‌హెచ్‌వో అడ్డుకోవడాన్ని సవాల్ చేస్తూ మహారాష్ట్రకు చెందిన బిపిన్ రాందాస్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ బీ విజయ్‌సేన్‌రెడ్డి విచారణ చేపట్టారు. వాదనలు విన్న న్యాయమూర్తి ఈ అంశంపై మార్గదర్శకాలు రూపొందించాలని ఆదేశించారు.

## మంథని మాజీ ఎమ్మెల్యే రాంరెడ్డి మృతి

**మంథని, ఫిబ్రవరి 3:**

మంథని మాజీ ఎమ్మెల్యే చంద్రుపట్ల రాంరెడ్డి(80) అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. ముత్తారం మండలం ఖమ్మంపల్లికి చెందిన రాంరెడ్డి కొద్దిరోజులుగా హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ దవాఖానలో చికిత్స పొందుతూ మంగళవారం మృతిచెందారు. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. రాంరెడ్డి మృతిపై మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సంతాపం వ్యక్తం చేశారు. రాంరెడ్డి సుధీర్ఘకాలంపాటు ఖమ్మంపల్లి సర్పంచ్‌గా, ముత్తారం ఎంపీపీగా పని చేశారు. టీడీపీలో చేరిన ఆయన 1994లో



అప్పటి స్పీకర్ శ్రీపాదరావుపై విజయం సాధించి 1999 వరకు ఎమ్మెల్యేగా పనిచేశారు. అనంతరం బీఆర్ఎస్‌లో చేరి తెలంగాణ ఉద్యమ సమయంలో కీలకపాత్ర పోషించారు. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో తన కుమారుడు సునీల్ రెడ్డికి ఎమ్మెల్యే టికెట్ రాకపోవడంతో బీజేపీలో చేరారు.

## నేడు మహబూబ్‌నగర్‌కు నితిన్ నబీన్ రాక

**బీజేపీ ఉమ్మడి జిల్లా కార్యకర్తలతో సమ్మేళనం**

**హైదరాబాద్, ఫిబ్రవరి 3 :**

బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ బుధవారం మహబూబ్‌నగర్‌కు రానున్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లా కు చెందిన బూత్ స్థాయి నాయకులు, కార్యకర్తలు, ఉమ్మడి జిల్లాలోని సీనియర్ నాయకులతో జరిగే సమ్మేళనంలో ఆయన పాల్గొంటారు. ఈ సందర్భంగా మునిసిపల్ ఎన్నికలకు సంబంధించి శ్రేణులకు దిశానిర్దేశం చేస్తారు. అదే విధంగా రాష్ట్రంలో పార్టీ బలోపేతంపై చర్చిస్తారు. మునిసిపల్ ఎన్నికల వేళ, బీజేపీ పగ్గాలు చేపట్టిన తర్వాత తొలిసారిగా నబీన్ తెలంగాణలో పర్యటించడం ప్రాధాన్యం సంతరించుకుంది. మునిసిపల్ ఎన్నికల నేపథ్యంలో బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్ పర్యటన పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాం చందర్‌రావు మంగళవారం ప్రకటనలో తెలిపారు.



# పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**వాస్తవం : దౌల్తాబాద్:**



పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత పశువైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ వీరమ్మ స్వాతి స్వామి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఇందుప్రియల్ గ్రామంలో మండల పశువైద్యాధికారి పరశురాం తో కలిసి శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు ఉచిత పశువైద్య శిబిరాలు, గోపాలమిత్ర సేవలను తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పశుసంపద ఆరోగ్యంగా ఉంటేనే పాడి రైతులకు స్థిర ఆదాయం లభిస్తుందని వారన్నారు. ఈ శిబిరంలో పశువులకు గర్భకోశ నివారణ చికిత్సలు, గర్భ నిర్ధారణ పరీక్షలు, సాధారణ వైద్య సేవలు అందించడంతోపాటు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి, వీఎల్వో సుదర్శన పాణి, పీఏసీఎస్ మాజీ చైర్మన్ వెంకట్ రెడ్డి, ఉపసర్పంచ్ వేంపల్లి కుమార్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు లలిత కృష్ణ, సూరంపల్లి ప్రవీణ్ కుమార్, గోపాలమిత్ర సూపర్వైజర్ భాస్కర్ గౌడ్, ఓఎస్ నర్సింలు, శిల్ప, హర్షద్, స్వామి, పాల్గొన్నారు.

# బస్సు సౌకర్యం కల్పించండి

**- జనగామ డిపో మేనేజర్ కుతిగుల్, రాంనగర్ గ్రామస్తులు విజ్ఞప్తి**

**వాస్తవం : జగదేవపూర్**



సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం తిగుల్, రాంనగర్ గ్రామాల మీదుగా బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ మంగళవారం గ్రామాల సర్పంచ్ రజిత పరశురాం, సర్పంచ్ రజిత మల్లేశం ఆధ్వర్యంలో గ్రామ పంచాయతి తరపున జనగామ జిల్లా డిపో ఆర్టీసీ డిపో మేనేజర్కు వినతి పత్రం అందజేశారు. జనగామ ఆర్టీసీ డిపో నుండి ఆర్టిసి బస్సులు నిత్యం హైదరాబాద్ వెళ్లుతాయి. ప్రయాణికుల సౌకర్య నిమిత్తం జనగామ నుండి బచ్చన్నపేట సిద్దిపేట జిల్లా కొమురవెల్లి కొండపోచమ్మ జగదేవపూర్ మండలం వట్టిపల్లి, మునిగడప, తిగుల్, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మీదుగా జేబీఎస్ వెళ్లె రవాణా సౌకర్యం ఉంది. కావున రాంనగర్, తిగుల్ గ్రామాల మీదుగా బస్సు వేయడం వల్ల ప్రయాణికులు ఇబ్బందులు తొలుగుతాయాని, విద్యార్థులకు కూడా ఇబ్బందులు ఉండవని చెప్పారు. డిపో మేనేజర్ సాను కూలంగా స్పందించి, రూట్ మ్యాప్ పరిశీలించి బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిగుల్ నర్సాపూర్ మాజీ సర్పంచ్ కప్పర రాంప్రసాద్ రావు, తిగుల్ మాజీ స ర్పంచ్ సుధాకర్ రెడ్డి, ఉప సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ భూమయ్య, గ్రామ నాయకులు కరుణాకర్ రెడ్డి, మల్లేశం పాల్గొన్నారు.

## మరిపెడ పురపాలక ఎన్నికల్లో

# కాంగ్రెస్ అభ్యర్థులకు సిపిఐ మద్దతు

**వాస్తవం : మరిపెడ**



కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం ప్రతి సిపిఐ కార్యకర్త కృషి చేయాలని ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ , సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నల్లు సుధాకర్ రెడ్డి పిలుపునిచ్చారు. మరిపెడ మున్సిపల్ కేంద్రంలో జరిగిన సమావేశంలో డాక్టర్ రామచంద్రనాయక్ మాట్లాడుతూ. గత పార్లమెంటు ,శాసనసభ ఎన్నికలలో నియంతృత్వ బిఆర్ఎస్ పాలనకు చలమగీతం పాడటంలో తోడ్పాటు నందించిన సిపిఐ ,ఈ మున్సిపల్ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించడం హర్షణీయమని, వారికి నామినేటెడ్ పదవుల్లో అవకాశం కల్పిస్తామని అన్నారు. సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ మరిపెడ పురపాలక ఎన్నికలలో సిపిఐ కాంగ్రెస్ పార్టీకి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని ,బిఆర్ఎస్ పార్టీకి ఎన్నికలలో ఓటు అడిగే నైతిక హక్కు లేదని, ప్రజాధనాన్ని పదేళ్లపాటు లూటీ చేసిన బిఆర్ఎస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పి, కాంగ్రెస్ అభ్యర్థులను ప్రజలు పెద్దఎత్తున ఆదరించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశం కాంగ్రెస్ జిల్లా నాయకులు వంటి కొమ్ము యుగేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయిలమల్లు, యండి అఫ్జల్, సిపిఐ మండల కార్యదర్శి మారగాని బాలకృష్ణ , సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు అబ్దుల్ రషీద్, పోలేపాక వెంకన్న పాల్గొన్నారు.

జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం

## ముఖ్యమంత్రి సహాయ నిధి

# చెక్కుల పంపిణీ



**వాస్తవం : కుత్బుల్లాపూర్ టౌన్**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన అనారోగ్యం కారణంగా చికిత్స చేయించుకున్న మంజూరైన సుమారు మూడు లక్షల విలువైన చెక్కులను సయ్యద్ సమ, మేరీ, గణేష్ గౌడ్, ఓం ప్రకాష్, వీరభద్ర రావులకు కాంగ్రెస్ పార్టీ నాయకుడు కూన శ్రీనివాస్ గౌడ్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కూన శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి అనేది నిరుపేదలకు ఆర్థిక అవసరాన్ని తీర్చే ఒక గొప్ప కార్యక్రమం అని కార్యక్రమమన్నారు. నియోజకవర్గం పరిధిలో నిరుపేదలు అనారోగ్యం బారిన పడి చికిత్స చేయించుకున్నట్లయితే వాటికి సంబంధించిన రసీదులను తమ సిబ్బందికి అందజేసి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి నిధులు మంజూరుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు , కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**తెలంగాణ రైతు పోరాట వేదిక**

**వాస్తవం : కాటారం**



ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా నిర్వహించనున్న సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని తెలంగాణ రైతు పోరాట వేదిక రాష్ట్ర కమిటీ పిలుపునిచ్చింది. ఈ మేరకు కాటారంలో నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో రాష్ట్ర కన్వీనర్ దాసరి రమేష్ మాట్లాడుతూ.. అన్ని పంటలకు కనీస మద్దతు ధరలకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులను కట్టు బానిసలుగా మార్చే నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని అన్నారు. రైతు, కార్మిక, ఉద్యోగ వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరారు.

# కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి అన్యాయం

**ఎండీ. అన్వర్**



**మేడిపల్లి : వాస్తవం :** కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ యందు ప్రవేశపెట్టిన 2026-2027 వార్షిక బడ్జెట్లో విద్యా రంగా నికి అన్యాయం చేస్తున్నదని ఏఐఎస్ఎఫ్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కార్యదర్శి ఎండీ. అన్వర్ అన్నారు. 12 ఏళ్ల మోదీపాల నలో విద్యా రంగానికి కేటాయింపులు తగినమొత్తంలో జరగ టంలేదు. ఈ సంవత్సరం 53.5 లక్షల కోట్ల మొత్తం బడ్జెట్లో విద్యకు కేటాయించిన నిధులు కేవలం 1,39,289 కోట్లు. ఇది మొత్తం బడ్జెట్లో 2.6 శాతం మాత్రమే! ఈ నిధులు పెరిగినట్లు కనిపించినప్పటికీ మొత్తం బడ్జెట్లో శాతంలో పెరుగు దల లేదన్నారు. రాజకీయ ప్రసంగాలు చేయడంలో ముందు వరుసలో ఉండే బీజేపీ ఎంపీలు రాష్ట్రా నికి అన్యాయం జరుగుతున్నా చేతులు కట్టుకొని ఉంటూ.. తెలంగాణలో ఉన్న విద్యార్థులను, ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు.

# పోటీకి సై అంటే సై

## డివిజన్లలో ఎన్నికల సందడి
## టికెట్టు కోసం జోరుగా పైరవీలు

**వరంగల్ ప్రతినిధి : వాస్తవం**



మున్సిపల్ ఎన్నికల్లో నేను పోటీ చేస్తానంటే నేను చేస్తానంటూ ముందుకొస్తున్న వారి సంఖ్య చాంతాడంతా ఉండేలా కనిపిస్తోంది. అయితే ఈ విషయంలో ఇప్పుడే తమ పేరు చెప్పేందుకు ఆసక్తి చూపడం లేదు. వరంగల్ నగరంలోని 66 డివిజన్లలో ఎన్నికల జాతర ప్రారంభం కానుంది. అయితే ఎవరికి వారు పోటీకి మాత్రం 'సై' అంటున్నారు. ఈ నేపథ్యంలో వరంగల్ శివనగర్ లోని 34, 35వ డివిజన్లకు కార్పొరేటర్లుగా పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్న వారు ఎక్కువగానే ఉంటారని తెలుస్తోంది. ఇదిలావుంటే ప్రజలతో సంబంధాలు కలిగి, వివిధ సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్న లీడర్ల సంఖ్య వేళ్లమీద లెక్కించేలా ఉంటుంది. స్థానికంగా యువ నాయకుల కొరత తీవ్రంగా ఉంది. అయితే ఏదైనా అధికారిక కార్యక్రమం నిర్వహిస్తే ఆ సమయంలో నాయకులమంటూ ఎవరికీ ఎప్పుడూ తెలియని, కనిపించని వ్యక్తులు కొందరు ముందుకొస్తారు. నాయకుల వలే దర్పం వెలగబెడతారు. అంతేకాదు వాళ్లు ఎవరు కూడా సేవా కార్యక్రమాలు నిర్వహించిన దాఖలాలు లేవు పైస ఖర్చు పెట్టరు. కానీ ఎవరైనా చుట్టపు చూపుగా పెద్ద నాయకులొస్తే అంతా హడావుడి చేస్తారు. ప్రజలంతా మా వైపే ఉన్నారు అన్న సంకేతాలిస్తారు. కొందరు కాలర్లు ఎగరేస్తారు. ఈ దృశ్యం తరచూ పునరావృతం అవుతూనే ఉంటుందని స్థానికులు అంటుంటారు. ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కావడంతో రెండు డివిజన్లలో సందడి మొదలైంది. శివనగర్ లోని ఆ రెండు డివిజన్లు అత్యంత కీలకం. అందరి దృష్టి కూడా వాటి పైనే ఉంటుంది. ఇదిలావుంటే పార్టీ టికెట్ లభిస్తే తమ గెలుపు సాధ్యమని భావించే కొందరు కార్పొరేటర్ అభ్యర్థులు ధీమాతో ఉన్నారు. ఇందుకోసం ముందస్తుగా అన్ని విధాలా రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ముఖ్యంగా కుల, మహిళా సంఘాలను కలిసేందుకు పథకం రచిస్తున్నారు. ఇదిలావుంటే ఓటర్లను మచ్చిక చేసుకునేందుకు ప్రజా సంక్షేమం కోసం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించి చెప్పాలని వివిధ పార్టీలకు చెందిన నేతకు స్థానిక నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.. ఇటీవల జరిగిన స్థానిక ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీకి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించింది. అలాగే మునిసిపల్ ఎన్నికల్లో కూడా అదే తెగువ చూపాలని కోరుతున్నారు. ముఖ్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య తీవ్రమైన పోటీ నెలకొనే అవకాశం ఉంది. కమలం పార్టీ ప్రభావం, అంతేకాకుండా నాయకులు, కార్యకర్తల హడావిడి కూడా కనిపించడం లేదు. వరంగల్లో నాయకగణం చుట్టపు చూపుగా కనిపిస్తారనే విమర్శలు వచ్చిపడుతున్నాయి. ఇదిలా ఉంటేత్వరలో నిర్వహించనున్న వరంగల్ మహా నగర పాలక సంస్థ (జీడబ్ల్యూఎంసీ) ఎన్నికలలో మేయర్ సీటును కైవసం చేసుకోవాలనే వ్యూహంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీ పోటాపోటీగా ముందుకెళ్లే ప్రయత్నం చేయనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఆయా పార్టీల అధిష్ఠానం కూడా పార్టీ శ్రేణులను అప్రమత్తం చేసింది.

# ఆ ఇద్దరూ..! ఇద్దరే...!

## ఏళ్లు గడుస్తున్నా అక్కడే
## పదోన్నతులు డోంట్ కేర్
## ఎంజీఎంలో సర్వత్రా చర్చ

**వరంగల్ ప్రతినిధి : వాస్తవం**

ఆ ఇద్దరూ ఇద్దరే..ఇద్దరిలో ఎవరినీ కదిలించరు.. ఎవరు కూడా ఆ ధైర్యం చేయరు. ఎందుకంటే వాళ్లు సామాన్య ఉద్యోగులు కాదు. 'మోనార్కులు' దశాబ్దాలు గడిచినా ఉన్న చోటే ఉంటారు..గట్టిగా మందలిస్తే ఏవేవో సాకులు చెబుతారు..వాళ్లకు అండదండలు పుష్కలం. అధికారులు వస్తారు బదిలీపై వెళ్తారు. కొత్తోళ్లు వస్తారు. కానీ వీళ్ళు మాత్రం కదలరు.. కుర్చీలు వదలరు..ఇటీవల ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల నియామకాల్లో పెద్ద ఎత్తున గోల్ మాల్ జరిగిందని ఆరోపణలు గుప్పుమంటున్నాయి. అంతా 'సత్య' హరిచంద్రుడి లీలా అని అంటున్నారు. వివరాల్లోకి వెళితే...ఆయనను ఎవ్వరూ ఏమనుకుంటున్నా అక్కడి నుంచి కదలడు..అలా అని ఆ సీటూ వదలడు.. ఇక పదోన్నతుల విషయానికి వస్తే ప్చ్..,' అంటాడు. కానీ పరిపాలనా విభాగంలో చక్రం తిప్పడంలో ఘనాపాటి అని పలువురు ఉద్యోగులు విమర్శించారు. అంతేకాదు కొందరికి ఆయన పేరు వింటేనే వణికిపోయే పరిస్థితి ఏర్పడింది. మాట్లాడితే మాత్రం నోటి నుంచి 'సత్య' పలుకులే వస్తాయని కొందరు వ్యంగంగా వ్యాఖ్యానించడం విశేషం. ఇంతకీ ఆయనో జూనియర్ అసిస్టెంట్. వేయి పడకల వరంగల్ మహాత్మా గాంధీ ఆస్పత్రిలో ముచ్చటగా మూడు దశాబ్దాలుగా ఉన్నచోటే ఉద్యోగం వెలగబెడుతున్న ఆ ఉద్యోగిని కదిలించే ధైర్యం ఇంతవరకు ఎవరూ చేయలేకపోయారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఆస్పత్రి ఉన్నతాధికారులు, జిల్లా ఉన్నతాధికారులు వస్తున్నారు. బదిలీపై వెళ్తున్నారు కొత్త వాళ్ళు వస్తున్నారు కానీ జూనియర్ అసిస్టెంట్ మాత్రం ఉన్న చోటే ఉంటున్నారు ఇదెట్లా సాధ్యపడుతోంది..? అని పలువురు సందేహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా ఆస్పత్రిలో చోటుచేసుకున్న పలు సంఘటనలపై కూడా ఆయన పాత్ర ఉండి ఉంటుందనే ప్రచారం జరుగుతోంది. ముప్పై సంవత్సరాలుగా ఉద్యోగిగా దర్పం వెలగబెడుతున్న ఆయనపై పలు ఆరోపణలు ఉన్నట్లు ఉద్యోగ వర్గాల సమాచారం. ఇటీవల వరుసగా ఆస్పత్రిలో కోట్ల రూపాయల కుంభకోణం సంఘటనలు పెద్ద ఎత్తున దుమారం రేపిన సంగతి తెలిసిందే. ఆయా సంఘటనలలో ఉద్యోగుల పాత్ర ఉన్నట్లు విజిలెన్స్ అధికారుల తనిఖీల్లో బయట పడటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. నేటికీ ఉద్యోగ వర్గాలలో చర్చ సాగుతోంది. కొందరు ఉద్యోగులు ఏళ్లుగా పని చేస్తూ పదోన్నతులు సైతం తిరస్కరించడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఈ నేపథ్యంలో కొందరు ఉద్యోగులు ఉద్యోగం ఉన్నా లేకున్నా ఒకటే అన్న ఓ నిర్ణయానికి వచ్చినట్లు కూడా తెలుస్తోంది. విజిలెన్స్ అధికారుల బృందాలు ఆకస్మిక తనిఖీలు చేపడితే మరిన్ని విస్తూపోయే నిజాలు బయటికొస్తాయని ఆస్పత్రి వర్గాల సమాచారం. ఇదిలావుంటేఏదైనా హోదా ఉండాలంటే అందుకు సంబంధించిన అర్హత ఉండాలి. అయితే ఏ హోదా లేకున్నా ఆ ఉద్యోగి పెత్తనం చెలాయిస్తున్నాడు. అధికారుల ఉదాసీనత కొందరు ఉద్యోగులకు కలిసొస్తోంది. సీసీ (క్యాంపు క్లర్క్) నేనే అహంతో ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్న ఆయన తీరు అనేక విమర్శలకు తావిస్తోంది. అడిగేవారు లేకపోవడంతో ఆయనదే సాగుతోంది. కొన్నేళ్లుగా ఒకచోట విధులు నిర్వహిస్తూ దర్పం వెలగబెట్టుతున్నట్లు అయన మీద అనేక ఆరోపణలున్నాయి. పలుమార్లు బదిలీ అవుతున్నా యూనియన్ నాయకుడనే సాకుతో బదిలీని పక్కనబెట్టి తన స్థానాన్ని కాపాడుకుంటూ వస్తున్నట్లు ఆయనపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సీనియర్ అసిస్టెంట్గా నర్సింగ్ హాస్టల్లో విధులు నిర్వహించాల్సి ఉండగా అదేమీ పట్టించుకోకుండా నేనిక్కడే పనిచేస్తా నేను సీసీని అనే ధోరణితో ఎంజీఎం ఆస్పత్రి సూపరింటెండెంట్ ప్రత్యేక కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్నారు. సూపరింటెండెంట్ స్థాయి లేదా ప్రముఖుల వద్ద సీసీగా పనిచేసే వారికి అందుకు సంబంధించిన అర్హతలు తప్పనిసరిగా ఉండాలి. ప్రధానంగా డిగ్రీ, స్టెనో గ్రఫీ తోపాటు టైప్ రైటింగ్ వచ్చి ఉండాలి.కానీ సీసీగా విధులు నిర్వహిస్తున్న ఆ ఉద్యోగికి ఆ అర్హతలు లేవని, అయినా సీసీగా కొనసాగు తున్నారని పలువురు ఉద్యోగులు అభ్యంతరం వ్యక్తం చేశారు. పేరుకు సీసీ అయినా ఉన్నతాధికారి వలే ఆదేశాలు జారీ చేయడం, హెచ్చరికలు చేయడం ఆయనకు పరిపాటిగా మారిందని బాధిత ఉద్యోగులు ఆరోపించారు. ఉన్నతాధికారికంటే తను చెప్పిందే వేదంగా పాటించాలని పరోక్షంగా హెచ్చరిస్తుంటారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు.సూపరింటెండెంట్ స్థాయి అధికారి కూడా ఏం మాట్లాడలేని పరిస్థితి నెలకొంటుందని గుసగుసలు వినిపిస్తున్నాయి.



**ప్రభుత్వం చెబుతున్నట్లుగా అక్రిడేషన్ ఉంటేనే జర్నలిస్టు అని చెప్పడాన్నే గొప్ప నిర్ణయంగా కొద్దిసేపు అనుకుందాం.మరి ఆ మీడియాలు, అక్రిడేషన్లు ఉన్న పత్రికలు చేస్తున్నదేంటి? అన్ని తప్పుడు వార్తలు,బురద జర్నలిజమే కదా?**

# అక్రిడేషన్ యూనివర్సిటీ పట్టానా?

**అమెరికా అధ్యక్షుడిగా ఉండటంకన్నా ఓ పత్రికకు సంపాదకుడిగా ఉండటమే గౌరవంగా భావిస్తానని ఆ దేశ మాజీ అధ్యక్షులు ఒకరు అన్నారంటే పత్రికా వ్యవస్థకున్న గొప్పదనం ఏంటో తెలిసిపోతుంది. ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడే మీడియా ప్రజాస్వామ్యానికి కావలిగా ఉండటంలో తనకు మరే వ్యవస్థ సాటిరాదని పలుమార్లు నిరూపించింది.**

- **అక్రిడేషన్ అనేది రాయితీ కార్డు మాత్రమే**
- **జర్నలిస్టులని గుర్తించే పట్టా కానే కాదు**
- **నిజాలు రాసేవారంతా జర్నలిస్టులే**
- **చిన్నపెద్ద అనేది సిండికేట్ల సృష్టే**
- **జర్నలిస్టు ఔనో కాదో తేల్చాల్సింది పత్రిక ఎడిటర్లు,యాజమాన్యాలే**










**అమెరికా** అధ్యక్షుడిగా ఉండటంకన్నా ఓ పత్రికకు సంపాదకుడిగా ఉండటమే గౌరవంగా భావిస్తానని ఆ దేశ మాజీ అధ్యక్షులు ఒకరు అన్నారంటే పత్రికా వ్యవస్థకున్న గొప్పదనం ఏంటో తెలిసిపోతుంది. ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడే మీడియా ప్రజాస్వామ్యానికి కావలిగా ఉండటంలో తనకు మరే వ్యవస్థ సాటిరాదని పలుమార్లు నిరూపించింది. ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా ఉండే మీడియా బాధ్యతలు అనేక రకాలుగా రానురాను విస్తరించాయి. ప్రజలకు సమాచారాన్ని చేరవేసే క్రమం నుంచి పాత్రికేయ వృత్తి అనేక రంగాలుగా విస్తరించింది. ప్రజలకు సమాచారాన్ని చేరవేసే క్రమంలో జర్నలిస్టులకు ఉపయుక్తంగా ఉంటుందని వారి సౌకర్యార్థం ప్రజా రవాణాలో ఉచిత ప్రయాణ సౌకర్యంతోపాటు మరి కొన్ని రకాల రాయితీలు ఇవ్వాలనే ఉద్దేశంతో ప్రభుత్వం అక్రిడేషన్‌లు ప్రవేశపెట్టింది.రానురాను పాత్రికేయ వృత్తిలోకి ప్రవేశించేవారి సంఖ్య ప్రతి యేడు పెరుగుతూపోతోంది. ఈ క్రమంలో ప్రభుత్వం ఇచ్చే అక్రిడేషన్ల జారీకి అనేక మార్గదర్శకాలు జారీ అయ్యాయి. అదేవిధంగా జర్నలిస్టు సంఘాల కృషితోనో లేక ఓటు బ్యాంకు రాజకీయాలతోనే రానురాను మేం అధికారంలోకి వస్తే జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్‌లు ఇస్తామని ప్రభుత్వాలు ప్రకటించడంతో అక్రిడేషన్లకు బాగా గిరాకీ పెరిగింది. కొందరు నాన్ జర్నలిస్టులు కూడా డబుల్‌బెడ్‌రూంల ఆశతో అక్రిడేషన్లని అంగట్లో కొనుక్కుని రిపోర్టర్లుగా చెలామణీ అవుతున్నారనే ఆరోపణలున్నాయి. అంటే కేవలం బస్‌పాస్‌గా ఉన్న అక్రిడిటేషన్‌ని ఈ పాలకులే డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టిస్తామని ప్రకటించడంతో అక్రిడేషన్ యూనివర్సిటీ పట్టా కన్నా ఎక్కువగా మారింది. అంటే అక్రిడేషన్ ఉంటేనే జర్నలిస్టు లేదంటే నకిలీ అనే ప్రచారాన్ని ముమ్మరం చేయడం వెనక కుట్ర ఉంది. తమ మాట వినేవారిని, విననివారిని కూడా తమ దారికి తెచ్చుకోవడానికి అక్రిడేషన్ అనేది ఓ కంచెలా పనిచేస్తోంది. గొర్రెల మందని ఓ కంచెలో తోలినట్లుగా ఈ అక్రిడేషన్ అనే కంచెతో జర్నలిస్టులందరినీ తమ గుప్పిట్లో పెట్టుకోవాలని అటు పాలకులు ఇటు జర్నలిస్టు యూనియన్ల ముసుగులో ఉన్న కొందరు తాబేదార్లు ఇన్నాళ్లూ చేస్తూ వచ్చారు. అయితే రానురాను డిజిటల్ మీడియా ప్రాధాన్యత పెరిగి ప్రజల్లో మంచి ఆదరణ ఉండటంతో జర్నలిజంలో పోటీ ఏర్పడింది. ఎక్కడ తమకు ఆదరణ దక్కకుండా పోతుందనో లేక తమ మాట వినకుండా వ్యతిరేకంగా ప్రవర్తిస్తున్నారో కారణంతో అటు పాలకులు, ఇటు కొందరు సిండికేట్ జర్నలిస్టులు ఈ క్రమంలో డిజిటల్ మీడియా మీద విషం కక్కుతూ వస్తున్నారు.

అయితే డిజిటల్ మీడియా వేదికలో కొందరు జర్నలిజం ముసుగేసుకున్న వ్యక్తులు జర్నలిజం కట్టుబాట్లను, విలువలను తుంగలో తొక్కి విశృంఖలంగా ప్రవర్తిసు న్నారు. గౌరవ స్థానంలో ఉన్న వ్యక్తులు, పార్టీల నేతలపై నిత్యం సామాజిక మాధ్యమాల ద్వారా తప్పుడు ప్రచారం చేస్తూ పాత్రికేయ వృత్తికి తీరని మచ్చను తెచ్చిపెడుతున్నారు. ఇలాంటి వ్యవహారాన్ని ఉపేక్షించరాదు. అయితే ఇలాంటి కొందరు సూడో జర్నలిస్టులు చేసే పనికి మొత్తం పాత్రికేయ వృత్తినే అగౌరవపరుస్తూ పాలకులు, అధికారుల వ్యవహరించడం తగదు. అక్రిడేషన్ ఉంటేనే జర్నలిస్టని అక్రిడేషన్ లేకుండా వాహనాలపై ప్రెస్ అని స్టిక్కర్లు వేసుకునే పాత్రికేయులుపై చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం చెప్పడం విచిత్ర పరిణామమే కాదు పూర్తిగా ఖండించాల్సిన వ్యవహారమే. ఓ పత్రికకు లేదా మీడియాకు ఎవరు రిపోర్టర్లుగా ఉండాలనేది నిర్ణయించేది ఆ పత్రిక ఎడిటర్ లేక యాజమాన్యమే. అంతే తప్ప మరే వ్యక్తో వ్యవస్థో, అధికారికో జర్నలిస్టులను గుర్తించే హక్కు లేదు. ఎవరు జర్నలిస్టు? ఎవరు నకిలీ? అనేది ప్రశ్న వేయాల్సి వస్తే నిజాలు రాసేవారంతా పాత్రికేయులే. సామాజిక స్పృహ ఉండి ప్రజాసమస్యల మీద స్పందించి కలం పట్టేవారంతా ముమ్మాటికీ నిఖార్సయిన పాత్రికేయులే. ఇలాంటివారికి అక్రిడేషన్‌తో సంబంధం లేదు. ప్రభుత్వం ఇచ్చే రాయితీలు తీసుకుంటే ఎక్కడ తమ రాతల్లో పక్షపాతానికి అవకాశం ఉంటుందనే ఉద్దేశంతో అక్రిడేషన్‌కి దరఖాస్తు చేయనివారు ఇప్పటికీ ఎందరో గొప్ప పాత్రికేయులు ఉన్నారు. దశాబ్దాలపాటు కలాన్ని నమ్ముకున్న ప్రజాప్రయోజనమే లక్ష్యంగా పనిచేస్తూ సొంత మీడియాలు ఏర్పాటు చేసుకున్న సీనియర్ పాత్రికేయులు ఎందరికో నేటికీ అక్రిడిటేషన్లు లేవు. అంటే వీరందరికి అక్రిడేషన్లు లేవు కావున వీరంతా జర్నలిస్టులు కాదని, వారంతా నకిలీ విలేకర్లని చెప్పడం నిజంగా సిగ్గుచేటు. ఇలాంటి ప్రకటనలు ఇస్తున్న ప్రభుత్వం, అధికారుల చర్యలు అవివేకమైనవి. జర్నలిస్టు కావడానికి చదువుతోపాటు ఎలాంటి సర్టిఫికెట్లు అవసరం లేదు. పీహెచ్‌డీ పట్టా ఉన్నవారు బాగా రాయ గలరు అనేది వట్టి మాటే.జర్నలిజంలో మెళకువలు,సమాజాన్ని చదవగలిగే నిబద్ధత ఉన్నవారు ఎందరో గొప్ప జర్నలిస్టులుగా రాణించారు. చరిత్ర సృష్టించారు. అందుకే నిజాయితీ, నిబద్ధత, సామాజిక స్పృహ ఉన్నవారంతా కలం యోధులే. పనిచేస్తున్న వేదికలు చిన్నవా పెద్దవా? అనే తేడా జర్నలిస్టుగా గుర్తింపునకు సూచిక కాదు.పెద్ద మీడియాలు,అక్రిడేషన్లు ఉన్నవారంతా గొప్ప జర్నలిస్టులని,మిగతావరు నకిలీలు అనే వాదన పూర్తిగా అనైతికం.నిజానికి రంగులు,హంగులు అవసరం లేదు. నిజాలు రాసేవారంతా గొప్ప పాత్రికేయులే. వృత్తి ధర్మంలో భాగంగా ప్రభుత్వం ఇచ్చిన రాయితీనే అక్రిడిటేషన్. అక్రిడేషన్‌కు ఇంతకు మించి విలువ లేదు. అంతకన్నా చెల్లుబాటు లేదు. అయితే అక్రిడేషన్ అంటే జర్నలిజం పట్టాగా పేర్కొంటూ ప్రభుత్వమే రాజ్యాంగ స్ఫూర్తిని, పత్రికా స్వేచ్ఛను కాలరాసే చర్యలకు పూనుకోవడం దుర్మార్గం. ఇలాంటి పోకడ ప్రజాస్వామ్యాన్నే ప్రమాదంలో పడేసే వ్యవహారంగా ఉన్నది. తాజాగా రేవంత్ సర్కార్ అక్రిడేషన్ ఉన్నవారు మాత్రమే వాహనాలపైన ప్రెస్ అనే స్టిక్కర్లు వేసుకోవాలనే నిబంధన తేవడం కలకలం రేపుతోంది.ఈ ప్రకటన జర్నలిస్టు వర్గాల్లో అంతరాలను సృష్టించే చర్యగా ఉంది. అక్రిడిటేషన్ లేకుండా ఫీల్డ్ వర్క్ చేసే వారు పాత్రికేయులు కాదని అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లాలో కొందరు అధికారులు ప్రకటిస్తున్నట్లుగా జర్నలిస్టు వర్గాలు ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.అయితే నకిలీ జర్నలిస్టులను, బ్లాక్‌మెయిలర్లను కట్టడి చేయవల్సిందే. దానికి సరియైన పరిష్కార మార్గాలను అన్వేషించాలే తప్ప అక్రిడేషన్ అనే భూతాన్ని ముందుకు తీసుకురావడం అభ్యంతరకరం.జర్నలిజం ముసుగులో రాజకీయాలు నెరిపే వ్యవహారంతో నిజంగా నిఖార్సయిన జర్నలిజానికి ఇబ్బందికర పరిస్థితులే ఏర్పడ్డాయి. ఈ విషయాన్ని కాదనలేం. అయితే ఎవరో కొందరు సూడో జర్నలిస్టులు చేసే అనైతిక వ్యవహారాలతో మొత్తం పాత్రికేయ వృత్తినే కించపర్చడం, కట్టడి చేయాలని చూడటం పాత్రికేయ వృత్తికి గొడ్డలిపెట్టువంటిదే. ఇది ముమ్మాటికి ప్రజాస్వామ్యాన్ని ప్రమాదంలో పడేసే చర్యలే. అయితే ఎలాంటి అర్హతలు లేకపోయినా అక్రిడేషన్ ఉంటే నిజమైన జర్నలిస్టు అని ఎవరైనా చెప్పగలరా? అక్రిడేషన్ ఉంటే ఎలాంటి నైతిక విలువలు లేకుండా పాత్రికేయ వృత్తిలో కొనసాగవచ్చా? అక్రిడేషన్ ఉంటే హెల్మెట్ లేకున్నా వాహనాలు నడపవచ్చా? అలా ప్రయాణించే సందర్భంలో ప్రమాదవశాత్తు కిందపడితే గాయాలు కావా? రక్తం కారదా? అక్రిడేషన్ ఉంటే ప్రభుత్వాలు,నేతల మీద దుష్ప్రచారాలు చేయవచ్చా? అక్రిడేషన్ ఉన్నవారు రాసేదంతా నిజమేనా? ఇలా అనేక ప్రశ్నలకు నేటి పాలకులు, అధికారులు సమాధానం చెప్పాలి. అలా చెప్పినప్పుడే అక్రిడేషన్ ఉంటేనే జర్నలిస్టని లేకుంటే నకిలీ అని ప్రకటించే హక్కు ఉంటుంది. లేదంటే తమకు కొరకరాని పాత్రికేయులని అంతమొందించడానికి కొన్ని యూనియన్లు,ప్రభుత్వం కల్సి చేస్తున్న కుట్రగా మాత్రమే చూడాల్సి ఉంటుంది. ఇదంతా ఒక ఎత్తయితే ఓ పత్రికనో లేక యూట్యూబ్‌నో లేక వెబ్‌సైట్‌నో నిర్వహించాలంటే కొన్ని అనుమతులు ఉంటాయి. అవేమీ క్లిష్టమైనవేమీ కావు. ఫోర్త్ ఎస్టేట్‌గా ఉన్న పత్రికా రంగానికి అమితమైన స్వేచ్ఛ ఉన్నది. అయితే స్వేచ్ఛ పేరిట అక్రమాలకు పాల్పడితే చర్యలు తీసుకోవడానికి దానికి సంబంధించిన చట్టాలున్నాయి. అంతే తప్ప ఎవరో ఒకరిని ఇరుకున పెట్టడానికో, అంతమొందించడానికో మొత్తం పాత్రికేయ వృత్తినే కట్టడి చేసే హక్కు అటు పాలకులు ఇటు అధికారులకు లేదు. అలా ఉందని భావించాలని చూస్తే అంతకన్నా మూర్ఖత్వం, అవివేకం మరొకటి ఉండదు. ప్రతి వ్యవస్థలో మంచీ చెడు ఉన్నట్లు పాత్రికేయంలో కూడా మంచీ చెడు ఉన్నాయి. ఆ విషయాన్ని మరిచి అక్రిడేషన్లు అనే రాయితీ కార్డును ఉపయోగించి మొత్తం పాత్రికేయ వృత్తినే భయాందోళనలకు గురిచేస్తామని చూడటం అప్రజాస్వామికమే. ఈ వ్యవహారాన్ని ఏ పాత్రికేయుడు, ప్రజాస్వామ్యవాదులు హర్షించరు. ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తెరిగి ఇటీవల ఇచ్చిన ప్రకటనను వెనక్కి తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## అక్రిడేషన్ ఉన్న పెద్ద మీడియాలు చేస్తున్నదేంటి?

ప్రభుత్వం చెబుతున్నట్లుగా అక్రిడేషన్ ఉంటేనే జర్నలిస్టు అని చెప్పడాన్నే గొప్ప నిర్ణయంగా కొద్దిసేపు అనుకుందాం.మరి ఆ మీడియాలు,అక్రిడేషన్లు ఉన్న పత్రికలు చేస్తున్నదేంటి? అన్ని తప్పుడు వార్తలు, బురద జర్నలిజమే కదా? ఇటీవలే ఐఏఎస్ అధికారి,మంత్రుల వ్యవహారంలో తప్పుడు కథనం ప్రసారం చేశారంటూ ప్రభుత్వమే ఈ పెద్ద అక్రిడేషన్ ఉన్న మీడియా మీద కేసు నమోదు చేసి అక్రిడేషన్ ఉన్న పెద్ద జర్నలిస్టులను అరెస్ట్ చేసింది కదా? మరి ఇక్కడ అక్రిడేషన్‌కి నైతికతకు సంబంధం లేదనే విషయాన్ని ప్రభుత్వం గుర్తించడం లేదా? అలాగే ఇటీవల ఓ దమ్మున్న మీడియా అని గొప్పలు చెప్పుకునే ఓ పెద్ద మీడియా రెండు తెలుగు రాష్ట్రాల సీఎంలకు దగ్గర మీడియా అని చెప్పుకునే మీడియా డిబేట్‌లో ఓ ఎమ్మెల్సీని ఎంత అగౌరపర్చి ప్రజల్లో వ్యతిరేకత వచ్చిన తర్వాత క్షమించండని ప్రకటన విడుదల చేసిన సదరు మీడియాకు లెక్కలేనన్ని అక్రిడేషన్లు ఉన్నాయి.మరి అలాంటి మీడియాలో వస్తున్న వార్తలన్నీ నైతికమైనవేనా? జర్నలిజం ప్రమాణాలకు లోబడి ఉన్నవేనా? అదేవిధంగా కేటీఆర్ డ్రగ్ ఫెడలర్ అంటూ ఓ ఎంపీ చేసిన ఆరోపణలను కనీసం ఎడిట్ చేయకుండా జర్నలిజం ప్రమాణాలను మీరి ఓ అగ్రశ్రేణి మీడియాగా చెప్పుకునే సీఎం రేవంత్ పెంపుడు మీడియాకు మంత్రి కేటీఆర్ లీగల్ నోటీసులు పంపించింది నిజం కాదా? మరి ఈ మీడియాకు అన్ని రాయితీలు, అన్ని అండదండలున్నాయి కదా? మరి నిరూపణ కాని ఆరోపణలు యథాతథంగా ప్రచురించరాదని అలా అయిన పక్షంలో పరువు నష్టం కేసులను ఎదుర్కోవాల్సి ఉంటుందని తెలియదా? అంటే తెలియక కాదు..కేవలం తమ వ్యతిరేక రాజకీయ నేతలకి బురద అంటించే వార్తలకు, నేతలు బూతులతో తిట్టుకున్న భాషను యథాతథంగా ప్రచురిస్తే ప్రజల్లో సదరు నేతల ప్రతిష్ఠను దిగజార్చి తమ పగను చల్లార్చుకోవచ్చనే దురుద్దేశ్యంతో నడుపుతున్న మీడియాలకు అన్ని రాయితీలు, కొట్లాది రూపాయల ప్రజల సొమ్మును ప్రకటనల రూపంలో దోచిపెట్టడమే పాలకులు చేస్తున్న పని. నిజాయితీగా, ఎలాంటి లాభాపేక్ష లేకుండా నడుపుతున్న చిన్న చిన్న మీడియాల మీద ప్రభుత్వాలకు అక్కసుకు కారణం ఒక్కటే..ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతున్నారనే.ఇలాంటి మీడియాలను గుప్పిట్లో పెట్టుకోవాలనే దురుద్దేశ్యంతో తప్పుడు సలహాలతో ప్రభుత్వాలు అక్రిడేషన్ ఉంటేనే వాహనాల మీద ప్రెస్‌స్టిక్కర్లు వేసుకోవాలని,పెద్ద మీడియాల విలేకర్లుగా ఉంటేనే మీకు ప్రెస్ మీట్లకు ఆహ్వానాలు ఉంటాయని చెప్పడం తమ పతనాన్ని తాము తెచ్చుకోవడానికే.అక్షరాలను బంధించాలని,నిజాలని కప్పిపెట్టాలని ప్రయత్నించిన ఎందరో కాలగర్భంలో కలిసిపోయిన చరిత్రలు మరవరాదు.ప్రభుత్వాలకు,ప్రజలకు మధ్య వారధిగా పిలవబడే పాత్రికేయం ఎంత బలపడితే అంత ప్రభుత్వాలకు మేలు. పాలకుల తప్పులను నిజాయితీ ప్రచురించే మీడియాలతోనే లోపాలను సరిచేసుకునే అవకాశం ఉంటుంది.అలాంటి మీడియాలతోనే మళ్లీ ప్రభుత్వాలు ప్రజల మన్ననలను అందుకోగలవు.అంతే తప్ప నిత్యం భజన చేస్తూ అహెూ..బ్రహ్మాండం..మీరు రాజాధిరాజ..రాజ విక్రమార్క అంటూ నిజాలను,క్షేత్రస్థాయి పరిస్థితులను కప్పిపెట్టే జర్నలిస్టులు,మీడియాలను నమ్ముకుంటే ఏ పాలకులైనా మునగక తప్పదు.అందుకు రేవంత్ రెడ్డి అయినా కేసీఆర్ అయినా ఒకటే.

......................

మానసాని కృష్ణారెడ్డి
9618616110
8074124190

**అమెరికా అధ్యక్షుడిగా ఉండటంకన్నా ఓ పత్రికకు సంపాదకుడిగా ఉండటమే గౌరవంగా భావిస్తానని ఆ దేశ మాజీ అధ్యక్షులు ఒకరు అన్నారంటే పత్రికా వ్యవస్థకున్న గొప్పదనం ఏంటో తెలిసిపోతుంది. ఫోర్త్ ఎస్టేట్‌గా పిలవబడే మీడియా ప్రజాస్వామ్యానికి కావలిగా ఉండటంలో తనకు మరే వ్యవస్థ సాటిరాదని పలుమార్లు నిరూపించింది.**

# ప్రార్థన ద్వారా దైవిక శక్తి

**రెవరెండ్ కె.సుందర్ పాల్**

**వాస్తవం : రాజేంద్రనగర్**

ప్రార్థన ద్వారా దైవిక శక్తిని కాపుదలను పొందుతూ విశ్వాసంలో దృఢంగా నిలబడవచ్చని రాజేంద్రనగర్ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు రెవరెండ్ కె.సుందర్ పాల్ అన్నారు.రాజేంద్రనగర్ ప్రార్థన యోధుల ఆత్మీయ సమ్మేళనం మం గళవారంకో ఆర్డినేటర్ లు రెవరెండ్ జే.పీ. పాల్ అధ్యక్ష తన బుద్వేల్‌లో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పా ల్గొన్న రెవరెండ్ కె. సుందర్ పాల్ మాట్లాడుతూ...ప్రతి రోజు దైవ సేవకులు ఉదయం 7 గంటల నుంచి 8 గం టల వరకు దేశం కోసం,నాయకుల కోసం,ప్రజల కోసం, సంఘాల కోసం ప్రార్థనలు చేయడం సంతోషకరమన్నా రు. నిరంతరం ప్రార్థనలు చేయాలన్నారు. ప్రార్థనల వల్ల కలిగే ప్రయోజనాలతో దేవునికి కృతజ్ఞతా స్తుతులు చెల్లిం చే వారిగా ఉండాలని సూచించారు.సమావేశంలో కో ఆర్డినేటర్ రెవరెండ్ ఎన్. రాజారాం మాట్లాడుతూ...ప్రతి రోజు ఎక్కువ సమయం ప్రార్థన చేసేవారిగా ఉండాలన్నా రు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రార్థనా యోధుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకుందామన్నారు. జూన్ 5వ తేదీన రాజేంద్రనగర్ మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున



గెట్ టు గెదర్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి రోజు సమయానికి ప్రార్థనకు వస్తున్న పాస్టర్లు,పాస్టరమ్మలను అభినందిం చారు.పాస్టర్స్ ఫెలోషిప్ తరపున ప్రార్థనలను ప్రతి రోజు నడిపించడానికి సారధ్యం వహిస్తున్న కో ఆర్డినేటర్ లు రెవరెండ్ జే.పీ. పాల్,రెవరెండ్ ఎన్. రాజారాం, రెవరెండ్ జె.పాల్ దేవరాజ్ లను సన్మానించారు. పాస్టర్ బట్టు శ్రీకాంత్, పాస్టర్ మోజేస్, సిస్టర్ కృపమ్మకు ఆర్థిక సహాయం చేసి దేవుని ప్రేమను కనబరిచారు. రెవరెండ్ సీ.హెచ్.సునీల్ సామ్యూల్ పాస్టర్ మోజేస్ కు సహాయం చేశారు.ఈ కార్యక్రమంలో పాస్టర్స్ ఫెలోషిప్ కమిటీ సభ్యులు రెవరెండ్ సామ్యూల్ రాజ్, పాస్టర్ స్వర్ణ, పాస్టర్ లీనా దేవదాస్, పాస్టర్ ఎస్. యేసు మణి, పాస్టర్ స్పందన, పలువురు పాస్టర్లు, పాస్టరమ్మలు పాల్గొన్నారు.

## అభ్యర్థులకు బీజేపీ బీ ఫామ్ అందజేత



**వాస్తవం: మోత్కూర్** :భారతీయ జనతా పార్టీమున్సిపల్ అభ్యర్థులకు మంగళవారం బీఫామ్ రాష్ట్ర ఎన్నికల ఇన్చార్జి డాక్టర్ సమత అందజేశారు. బి ఫామ్ అందుకున్న వారిలో ఒకటవ వార్డు మోత్కూరు బ్రహ్మచారి రెండవ వార్డు పత్తి ఉమా పార్వతి మూడవ వార్డు బెల్లంకొండ ఆంజనేయులు నాలుగో వార్డు దొంతరమైన ధనలక్ష్మి ఐదు బద్దం నిషిత 6 కందుకూరు నవనీత 7 యేష బోయిన రమణ 8 ఎడ్ల రమాదేవి తొమ్మిది మరారి విజయలక్ష్మి 10 గొడుగు అంజనేయులు 11 పోచం సోమయ్య 12 మధు సోమేశ్వరులకు బి ఫారం తీసుకున్న వారిలో ఉన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య జిల్లా సీనియర్ నాయకులు కొనతం నాగార్జున రెడ్డి గౌరు శ్రీనివాస్ ఏనుగు జితేందర్ రెడ్డి కూరాకుల వెంకన్న మోత్కూరు అడ్డగూడూరు అధ్యక్షులు గుదె మధుసూదన్ యాదవ్ నను బోతూ సైదులు అన్నపు సత్యనారాయణ బి సుమధు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ పట్టణ నాయకునికి ఘన నివాళి

**వాస్తవం : మోత్కూర్**




మోత్కూర్ మున్సిపాలిటీలోని సుందరయ్య కాలనీకి చెందిన సిపిఐ నాయకుడు గంధమల్ల అంజయ్య( 58) మంగళవారం రోజున తెల్లవారుజామున అకస్మికగా మరణించడం జరిగింది. అంజయ్యకు భార్య ఇద్దరు కుమారులు అంజయ్య చిన్ననాటి నుండి సిపిఐ పార్టీకి ఎన లేని సేవలు చేసిన వ్యక్తి ఎవరు ఎన్ని ప్రలోభాలు పెట్టిన లొంగకుండా సిపిఐ పార్టీలో కొనసాగుతూ మన ముందు లేకపోవడం చాలా బాధాకరమని సిపిఐ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి యా నాల దామోదర్ రెడ్డి శ్రద్ధాంజలి ఘటిస్తూ అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి చెడ చంద్ర య్య మండల కార్యదర్శి అన్నెపు వెంకట్ గీతా పనివారాల సంఘం అధ్యక్షులు చాపల అంజయ్య చేనేత కా ర్మిక సంఘం జిల్లా నాయకులు పోచం కన్నయ్య పట్ట ణ కార్యదర్శి బోయిన ఉప్పల య్య తాడూరు లక్ష్మీ నర సయ్య జంగ నరసయ్య పెండ వెంకటేశ్వర్లు జి చంద్రయ్య కే వీర స్వామి ఎండి పాషా పి లక్ష్మణ్ తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

**అందోల్ జోగిపేట మున్సిపల్ టీఆర్ఎస్ అభ్యర్థులకు**

# బి ఫావమ్స్ అందజేసిన మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్

**వాస్తవం : ఆందోల్**

అందోల్ జోగిపేట మున్సిపల్ ఎన్నికల బరిలో నిలుచున్న టీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులకు అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ బి పామ్స్ అందజేశారు. 20వార్డుల్లో టీఆర్ఎస్ పార్టీ తరపున పోటీ చేస్తున్న వారికి అందజేశారు.జోగిపేట్ పట్టణ ప్రజల ఇష్టదైవమైన శ్రీ జోగినాథ స్వామి ఆలయం వద్ద పూజలు నిర్వహించి అభ్యర్థులకు బి ఫారాలను అందజేశారు. అనంతరం ఆయన పట్టణ అభివృద్ధి కి కంకణబద్ధులమై ఉంటామని నీతి నిజాయితీ గా పనిచేస్తూ పట్టణ ప్రజల సమస్యలు తీర్చడంలో ముందుంటామని అభ్యర్థులతో ప్రమాణం చేయించారు. కె సి ఆర్ మార్గదర్శకత్వంలో ఆందోల్ జోగిపేట్ అభివృద్ధి కి పాటుపడతామని ప్రమాణం చేశారు. ఒకటవ వార్డు మన్నే చక్రపాణి, రెండవ వార్డు జెన్న విజయ్ కుమార్, మూడవ వార్డు పస్తం ప్రవీణ్, నాల్గవ వార్డు మల్లుల మాడవి, ఐదవ వార్డు తాలుక విజయ లక్ష్మి, అరవ వార్డు రొయ్యల నాగ రాణి, ఏడవ వార్డు మహ్మద్ షకీల్ ఖురేషి, ఎనిమిదవ వార్డు రాచకొండ నాగ రత్నం గౌడ్,తొమ్మిదవ వార్డు హన్మంత్ రావు పెట శోభ నారా



యణ గౌడ్,పదవ వార్డు చౌరీ గారి విజయ లక్ష్మి, పద కొండవ వార్డు బీర్ల లత, పన్నెండవ వార్డు అల్లే విద్య, పదమూడవ వార్డు పట్లురి శివ శేఖర్, పద్నాల్గవ వార్డు పల్లె నాగ జ్యోతి, పదిహేనవ వార్డు మహ్మద్ ఇమ్రాన్ ఖాన్,పదహారవ వార్డు గాజుల రవి కుమార్, పదిహేడవ వార్డు కెడవత్ గణేష్, పద్దెనిమిది వార్డు కట్టెల నాగ జ్యోతి,పందొమ్మిది గడిండ్ల భారతి విఠల్ గౌడ్, ఇరువై వార్డు డాకురి బుగుడాల నాగ భూషణంవీరి అందరినీ క్రాంతి కిరణ్ ఎన్నికల పరిశీలకులు నరహరి రెడ్డి లు అభినందించినారు.

# మల్కపేట రిజర్వాయర్ సాగునీరు విడుదల

**ఆనందం వ్యక్తం చేసిన రైతులు**

**వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య**

**వాస్తవం : కోనరావుపేట**

కోనరావుపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య,వైస్ చైర్మన్ తాళ్లపల్లి ప్రభాకర్, డైరెక్టర్లు అందరు కలిసి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అనుమతులు మేరకు సోమవారం నీటిపారుదల శాఖ అధికారుల సమక్షంలో మల్కపేట రిజర్వాయర్ నుండి సాగు నీళ్లు విడుదల చేశారు.మల్కపేట కొత్తచెరువు నింపడంతో ఆ ప్రాంత భూగర్భ జలాల అడుగంటకముందే నీళ్లు అందించడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేశారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య తెలిపారు.మండలంలోని నాగారం, పల్లిమక్త,సుద్దాల,రామన్నపేట,మంగళంపల్లి గ్రామ రైతులను సాగునీరు అందుతుంది.సుద్దాల చెన్నరాయుని కుంటలోకి ఇఇ కిషోర్,జెఇ సాగర్ నీరు విడుదల చేశారు.గ్రామ పంచాయతీ సర్పంచ్ కుంటేల్లి నాగరాజు, వార్డు మెంబర్స్ కలిసి కాలువ క్లియర్ చేశారు.ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కి కోనరావుపేట





మార్కెట్ కమిటీ పాలకవర్గం కోనరావుపేట రైతుల పక్షాన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రణయ్ మాదిగకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంఆర్పిఎస్ నేతలు

**ప్రజా ఉద్యమాల్లో ముందుండాలని లక్ష్మణ్ మాదిగ సూచన**

వాస్తవ : ఉప్పల్




ప్రజా ఉద్యమాలలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు పంగ ప్రణయ్ మాదిగ మరింత ముందుకు వెళ్లాలని ఎంఆర్పిఎస్ జాతీయ నాయకులు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఇన్చార్జ్ తిప్పారపు లక్ష్మణ్ మాదిగ తెలిపారు.ప్రణయ్ మాదిగ పుట్టినరోజు సందర్భంగా వారి నివాసంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎం ఎస్ పి అధ్యక్షులు కేశపాగ రామచందర్ మాదిగ,ఎం జె ఎఫ్ రాష్ట్ర నాయకులు మనోహర్,జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు అంజి మాదిగ,సీనియర్ జర్నలిస్టులు సంతోష్ తదితరులతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ బాటలో ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుంటున్న ప్రణయ్ మాదిగ మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని రానున్న రోజుల్లో మరిన్ని ప్రజా ఉద్యమాలను చేస్తూ ముందుకు సాగాలని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు.కార్యక్రమంలో మేడిపల్లి మండల అధ్యక్షులు బండారి సాయి మాదిగ సీనియర్ జర్నలిస్ట్ యెల్ల సంతోష్ సురేష్ కందుకూరి ప్రశాంత్, మరియు మేడిపల్లి నివాసకులు కూతాడి సంపత్ రాజు తుడుం శ్రీనివాస్ బక్కని కుమార్ శశాంక్ ప్రశాంత్, ఈ కార్యక్రమంలో ఎం జె ఎఫ్ నాయకులు ఎంఆర్పిఎస్ నాయకులు జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి శ్రీధర్ బాబు చొరవతో తీరునున్న తాగునీటి కష్టాలు

**సుందిల్ల సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి**

వాస్తవం : గోదావరిఖని ప్రతినిధి



రామగిరి మండలం సుందిల్ల గ్రామంలో హౌసింగ్ బోర్డు కాలనీలో గడ్డం పల్లెలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని వచ్చే వేసవి కాలం దృష్ట్యా సమస్యకి పరిష్కారం చూపాలని గ్రామస్థులు గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి వివరించగా సానుకూలంగా స్పందించి మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందించిన మంత్రి శ్రీధర్ బాబు సింగరేణి ప్రభావిత గ్రామమైన సుందిల్ల గ్రామ త్రాగునీటి సమస్య తీర్చాలని,సింగరేణి అధికారులతో మాట్లాడి సింగరేణి నిధులతో సమస్య పరిష్కారానికి చొరవ చూపడంతో మంగళవారం గ్రామ సర్పంచ్ ముస్కుల నరేందర్ రెడ్డి,ఉపసర్పంచ్ జనగామ సదానందం,వార్డు మెంబర్లు ఈగ ప్రశాంత్, విజయగిరి సదాశివ చారి,జనగామ స్టాలిన్,లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ చైర్మన్ కొరకొప్పుల సత్యం గౌడ్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాజా మాజీ ఎంపీటీసీ జనగామ హేమలత బుచ్చి బాబు,గర్రెపల్లి ప్రవీణ్ గౌడ్,కారే శంకర్,జునగరి శంకర్,సమక్షంలో పూజ కార్యక్రమం నిర్వహించి కొబ్బరికాయ కొట్టి బోర్లు వేయడం జరిగింది. మంత్రి శ్రీధర్ బాబు ప్రజాపాలన పట్ల హౌసింగ్ బోర్డు, గడ్డం పల్లె వాసులు హర్షం వ్యక్తం చేశారు.అనంతరం కాలనీవాసులు మాట్లాడుతూ.....ప్రజల కష్టాలు తెలుసుకొని తాగునీటి సమస్య తీర్చిన తెలంగాణ అభివృద్ధి ప్రదాత మాటలు కాదు చేతల్లో చూపించే భగీరథుడు ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అని,ఆయన స్పందించిన తీరు పట్ల ప్రజా పాలన పట్ల హౌసింగ్ బోర్డు,గడ్డం పల్లె వాసులు కాంగ్రెస్ పార్టీ పార్టీ పాలనలో జరుగుతున్న అభివృద్ధి,సమస్య పరిష్కారానికి సహకరించిన గ్రామ కాంగ్రెస్ నాయకుల పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

# కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చే కుట్ర




**నాలుగు లేబర్ కోడ్‌లు**

**రద్దయ్యే వరకు పోరాటం**

**పానుగంటి పర్వతాలు**

వాస్తవం : రాజేంద్రనగర్

కార్మికులను ఆధునిక బానిసలుగా మార్చి కార్పొరేట్ యాజమాన్యాలకు లబ్ధి చేకూర్చేందుకే కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను అమలులోకి తెచ్చిందని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు విమర్శించారు. మంగళవారం కాటేదాన్ సిఐటియు కార్యాలయంలో జరిగిన కార్మికుల సమావేశానికి పానుగంటి పర్వతాలు,సిఐటియు జిల్లా కార్యదర్శి చంద్రమోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాటేదాన్ పారిశ్రామిక ప్రాంతంలో పనిచేసే వేలాది మంది కార్మికులు ఫిబ్రవరి 12న జరిగే సమ్మెలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. పరిశ్రమలలో పనిచేసే కార్మికుల కనీస వేతనాలు అమలు కావడం లేదని ఆరోపించారు. ఉద్యోగ భద్రత లేదని వాపోయారు.పరిశ్రమ యాజమాన్యాలు ఎక్కువ గంటలు పని చేయించుకొని తక్కువ మొత్తంలో వేతనం చెల్లిస్తున్నాయని అన్నారు.కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తెచ్చిన 4 లేబర్ కోడ్‌లు కార్మిక వర్గానికి సమ్మె చేసే హక్కు, సంఘం పెట్టుకునే హక్కును కాలరాసాయని మండిపడ్డారు.కార్మికులకు వ్యతిరేకంగా ఉన్న ఈ లేబర్ కోడ్‌లు రద్దయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కోశాధికారి కన్న గారి నరసింహారెడ్డి, జే.విజయానంద్ గౌడ్, ఆనంద్ గౌడ్, జి. సత్యం, వాణి, కృష్ణ, సదానంద గౌడ్, పలువురు నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

**వేములవాడ మున్సిపల్ బరిలో 113 మంది**

# 37 నామినేషన్ల ఉపసంహరణ

**28 వార్డుల్లో తేలిన అభ్యర్థుల జాబితా**




వాస్తవం : వేములవాడ

2026 మున్సిపల్ సాధారణ ఎన్నికల్లో భాగంగా వేములవాడ పురపాలక సంఘం ఎన్నికల ప్రక్రియ కీలక దశకు చేరుకుంది. మంగళవారంతో నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగియడంతో,ఎన్నికల బరిలో నిలిచే అభ్యర్థులపై స్పష్టత వచ్చింది.వేములవాడ పట్టణంలోని మొత్తం 28 వార్డులకు గాను తొలుత 150 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. అయితే,ఉపసంహరణ గడువు ముగిసే సమయానికి వివిధ కారణాలతో 37 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను వెనక్కి తీసుకున్నట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు.దీంతో ప్రస్తుతం 28 వార్డుల్లో కలిపి మొత్తం 113 మంది అభ్యర్థులు ఎన్నికల బరిలో నిలిచారు. పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాను ఎన్నికల అధికారులు అధికారికంగా ఖరారు చేశారు.నామినేషన్ల ఉపసంహరణ పర్వం ముగియడంతో ఇక ప్రధాన పార్టీల మధ్య ప్రచార పర్వం ఊపందుకుంది.వార్డుల్లో గెలుపే లక్ష్యంగా అభ్యర్థులు తమ వ్యూహాలకు పదును పెడుతున్నారు. ఫిబ్రవరి 11న పోలింగ్ జరగనున్న నేపథ్యంలో,అభ్యర్థుల తుది జాబితా వెలువడడంతో పట్టణంలో ఎన్నికల వాతావరణం మరింత వేడెక్కింది.

# పాఠశాల అభివృద్ధికి కృషి చేస్తా



వాస్తవం : దౌల్తాబాద్

గాజులపల్లి ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తానని దాసరి కనకయ్య తెలిపారు.వృత్తిరీత్యా సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ అయిన ఆయన, తమ పిల్లలు నిహాస్సి,శ్రీ వైష్ణవిలు స్థానిక ప్రభుత్వ పాఠశాలలో చదువుతుండటంపై సంతృప్తి వ్యక్తం చేశారు. తమ కుమార్తె పుట్టినరోజు సందర్భంగా విద్యార్థుల అవసరాలను దృష్టిలో పెట్టుకుని పాఠశాలకు ప్రింటర్‌ను విరాళంగా అందజేశారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగుపడితే విద్యార్థుల ప్రతిభ మరింత వెలుగులోకి వస్తుందని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు త్యాగరాజు మాట్లాడుతూ,పాఠశాల అభివృద్ధికి తల్లిదండ్రులు ముందుకు రావడం హర్షణీయమని, ఇటువంటి కార్యక్రమాలు ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తాయని తెలిపారు.గ్రామస్తుల సహకారంతో పాఠశాలను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ గొల్లపల్లి ప్రేమ్ కుమార్, ఉపాధ్యాయులు నవీన్ రెడ్డి, నర్సింలు, రజిత, జ్యోతిర్మయి, స్రవంతి, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ దావఖానలో ప్రసవాల సంఖ్య పెంచాలి

**జిల్లా కలెక్టర్ హైమావతి**

వాస్తవం : జగదేవపూర్



జిల్లాలో గర్భస్థ ప్రసవాలు ప్రభుత్వ ఆసుపత్రులలోనే జరిగేలా ప్రతి ఒక్కరు పని చెయ్యాలని మెడికల్ ఆఫీసర్ మరియు సిబ్బంది ఎఎన్ఎం లను జిల్లా కలెక్టర్ కె హైమావతి ఆదేశించారు.మంగళవారం జగదేవ్ పూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి రోగులకు అందించే వైద్య సేవలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అలాగే తహసీల్దార్, ఎంపీడీఓ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ....ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లోపల అన్ని గదులు తనికి చేశారు.ఇప్పటివరకు ఎంత ఓపి చూశారని మెడికల్ ఆరా తీశారు. వైద్య పరికరాలు మందులు సమకూర్చుకుని రోగులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ మెరుగైన వైద్యం అందించాలని తెలిపారు. మెడికల్ ఆఫీసర్ నుండి కింది స్థాయి సిబ్బంది వరకు సమయవేళలు పాటిస్తూ విధులు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. ఆయా గ్రామాల్లోని గర్భస్థ మహిళ ఆరోగ్య స్థితి గతులను పర్యవేక్షణ చెయ్యాలని ప్రతి గర్భిణీ ప్రభుత్వ దవాఖానలో ప్రసవం చేసుకోవాలని ప్రైవేట్ ఆసుపత్రికి ఒక్క మహిళ కూడా వెళ్లకుండా పని చెయ్యాలని మెడికల్ ఆఫీసర్ మరియు ఏ ఎన్ ఎం లను ఆదేశించారు. అన్ని జిల్లా జనరల్ ఆసుపత్రులలో అన్ని సదుపాయాలు కల్పించాలని ఎక్కడ కూడా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ డాక్టర్ మరియు సిబ్బంది పైన యాక్షన్ తీసుకోవాల్సిందిగా డి ఎం అండ్ ఎచ్ ఓ ను ఫోన్ ద్వారా ఆదేశించారు. అలాగే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించారు కార్యక్రమంలో తహసిల్దార్ నిర్మల, ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, వైద్యులు సత్య ప్రకాష్, స్థానిక సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, ఉప సర్పంచ్ గణేష్, కార్యదర్శి రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### 8 వార్డు అభివృద్ధికి

# కూరపాటి జయమ్మను గెలిపించండి



వాస్తవం : మోత్కూర్

మాటూరి బాలరాజు సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మోత్కూర్ మున్సిపాలిటీ అభివృద్ధికి 8 వార్డు ఎతీం బలపచిన సిపిఎం అభ్యర్థి కూరపాటి జయమ్మ గారి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజుఅభ్యర్థించ్చారు.మంగళవారం రోజున మోత్కూర్ మున్సిపాలిటీలోని 8 వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మోత్కూర్ మున్సిపాలిటీ సమాభివృద్ధికోసం,ప్రజా సంక్షేమం కోసం సిపిఎం అనేక పోరాటాలు నిర్వహించిందని అన్నారు.ప్రజలుఅందరించి గెలిపిస్తే ప్రజల పక్షాన మున్సిపాలిటీలో ఉన్న సమస్యలపై పోరాడే అవకాశం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ బొల్లు యాదగిరి,జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు,రాచకొండ రాములమ్మ,మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు, కూరపాటి రాములు,జయమ్మ,నాయకులు గంగుల రాములు,ఎలాగందుల సత్యనారాయణ,పసునూరి యాదయ్య,గుండు లక్ష్మి,పోచం లక్ష్మణ్,పాల్గొన్నారు.

# శాంతియుత ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలి

**రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి**

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)







మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా శాంతియుత వాతావరణం ఎన్నికల పకడ్బందీగా చర్యలు చేపట్టాలని రాష్ట్ర డీజీపీ శివధర్ రెడ్డి పోలీసు అధికారులకు సూచించారు.మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో జిల్లాల ఎస్పీలు, పోలీస్ కమిషనర్లు, ఇతర పోలీస్ అధికారులతో శివధర్ రెడ్డి మంగళవారంవీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో మున్సిపల్ ఎన్నికల నామినేషన్లు,పోలింగ్,కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లు,ఎన్నికల చట్టాలు,ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలు వంటి అంశాలపై సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా డీజీపీ శివధర్ రెడ్డి మాట్లాడుతూ... మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి పోలీస్ అధికారి ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని,నామినేషన్ ప్రక్రియ ప్రారంభం నుంచి ఎన్నికలు పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.గతంలో ఎన్నికల సమయంలో నేరాలకు పాల్పడిన నేరస్తులు, ఎన్నికల వేళ నేరాలకు పాల్పడే అవకాశం ఉన్న వ్యక్తులు, పోలీస్ స్టేషన్ పరిధిలోని రౌడీ షీటర్లు మరియు అనుమానితులను బైండోవర్ చేయాలని సూచించారు.రాష్ట్ర పోలీసు లీగల్ అడ్వైజర్ ఏపూరి రాములు పోలీసు అధికారులకు మున్సిపల్ ఎన్నికల నిబంధనలపై సమగ్ర అవగాహన కల్పించారు.ఎన్నికల సమయంలో చట్టాల అమలు,నిబంధనల పాటింపు ఉల్లంఘనలపై తీసుకోవాల్సిన చర్యలు వంటి అంశాలను వివరంగా వివరిస్తూ అధికారులకు మార్గనిర్దేశం చేశారు.ఈ కాన్ఫరెన్స్ లో రాజన్న సిరిసిల్లజిల్లా ఎస్పీ మహేష్ బిగితే హాజరై మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి జిల్లా స్థాయిలో తీసుకుంటున్న చర్యల వివరాలను డీజీపీకి తెలియజేశారు.ఈ సమావేశంలో వేములవాడ ఏఎస్పీ రుత్విక్ సాయి,సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్ర చారి,సీఐలు కృష్ణ,వీరప్రసాద్,స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రవి,ఆర్ఐలు మధుకర్,యాదగిరి,రమేష్,ఎస్ఐలు కిరణ్,రామ్మోహన్,వినీతా రెడ్డి,తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### 13వ వార్డులో మంత్రి సహకారంతో

# అభివృద్ధి పనులు చేస్తా

**వార్డు కాంగ్రెస్ అభ్యర్థి శివశంకర్**



వాస్తవం : ఆందోల్

అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని 13వ వార్డును వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ సహకారంతో అభివృద్ధి చేస్తానని ఆ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి డాకూరి శివశంకర్ అన్నారు.మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన ఇంటింటి ప్రచారం చేసిన అనంతరం మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ వార్డులో పెండింగ్ పనులు చాలా ఉన్నాయని వాటి అభివృద్ధి కోసం కృషి చేస్తానని తెలిపారు. గతంలో కాంగ్రెస్ పాలనలోనే వార్డు అభివృద్ధి చెందిందని ఇంకా వార్డు అభివృద్ధి కావాలంటే తనను ఆశీర్వదించి గెలి పించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మాజీ కౌన్సిలర్ రంగా సురేష్ గుప్తా,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజల పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీలో చేరిన యువకులు

వాస్తవం : మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మున్సిపాలిటీ పరిధిలోని 9 వ వార్డులో 30 కుటుంబాలు మున్సిపాలిటీ ఎన్నికల ఇంచార్జ్ ఏనుగుల రాకేష్ రెడ్డి మహబూబాబాద్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.వారికి బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాకేష్ రెడ్డి మాట్లాడుతూ ఆర్ గ్యారంటీలు 420 హామీలతో ప్రజలను మోసగించి పాలన సాగిస్తున్నారన్నారు.కెసిఆర్ ప్రభుత్వంలో మంజూరైన పథకాలను కాంగ్రెస్ పార్టీ చేసినట్లు చెప్పుకోవటం సిగ్గుచేటు అన్నారు.మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మరిపెడ పట్టణ అధ్యక్షులు ఉప్పల నాగేశ్వరరావు,మక్బుద్,ముఖేష్,దిగజార్ల శ్రీనివాస్, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్‌కు

# ఉప్పల్ ఎమ్మెల్యే అభినందనలు

**ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల మీడియా పాత్ర అత్యంత కీలకం**

**వాస్తవం : ఉప్పల్**



ఉప్పల్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ నూతన అధ్యక్షుడు,సీనియర్ జర్నలిస్ట్ వడ్డేపల్లి కిషోర్ అధ్వర్యంలో, నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ సభ్యులు ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి నూతన కమిటీ సభ్యులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారం, సమాజాభివృద్ధి, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాల విజయవంతమైన అమలులో మీడియా పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు.ఉప్పల్ నియోజకవర్గంలో ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు,సంక్షేమ పథకాలను ప్రజల వరకు సమర్థవంతంగా తీసుకెళ్లడంలో మీడియా మిత్రుల సహకారం అవసరమని తెలిపారు.రాబోయే రోజుల్లో ఉప్పల్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించే సామాజిక సేవాకార్యక్రమాలు,ప్రజాహిత కార్యక్రమాలకు తన వంతు పూర్తి సహకారం అందిస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు.

## ఛలో ఢిల్లీ పార్లమెంట్ మార్చ్‌ను జయప్రదం చేయండి

**టీఆర్ టీఎఫ్ జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్**

**వాస్తవం : సిరిసిల్ల**



ఆల్ ఇండియా జాయింట్ ఆక్షన్ కమిటీ ఆఫ్ టీచర్ ఆర్గనైజేషన్స్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ,విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 5న ఢిల్లీలోని జంతర్మంతర్ వద్ద నిర్వహించే పార్లమెంట్ మార్చ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని టి ఆర్ టి ఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్న గారి నారాయణలు ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు.విద్య హక్కు చట్టం అమలు కంటే ముందు నియామకమైన ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపు నివ్వాలన్నారు.సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు.జాతీయ విద్యా విధానం 2020 ని విరమించుకోవాలని, ప్రాథమిక పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయులకు టీచర్ ఎమ్మెల్సీ ఓటు హక్కు కల్పించాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల మూసివేతను మానుకోవాలని ప్రభుత్వానికి సూచించారు. ఉపాధ్యాయులకు బోధనేతర కార్యక్రమాల పనులు అప్పగించకూడదన్నారు. కాంట్రాక్టు ఉపాధ్యాయ,ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని,వారికి కనీస వేతన స్కేలు అమలు చేయాలన్నారు.ఎనిమిదవ సెంట్రల్ పే కమిషన్ ను సకాలంలో అమలు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయ సంఘాలన్నీ ఐక్య కార్యాచరణ సమితిగా ఈ నెల 5 న పార్లమెంటు మార్చ్ కార్యక్రమాన్ని జాతీయస్థాయిలో నిర్వహించ తలపెట్టినందున వివిధ రాష్ట్రాల నుంచి వేలాదిమంది ఉపాధ్యాయులు హాజరవుతారని,రాజన్న సిరిసిల్ల జిల్లా నుంచి కూడా అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు హాజరు కావాలని పిలుపునిచ్చారు.

## ఉప్పల్ ప్రింట్ ఎలక్ట్రానిక్ ప్రెస్ క్లబ్‌కు నూతన భవనానికి హామీ

**కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి**

**వాస్తవం : ఉప్పల్**



ఉప్పల్ ప్రెస్ క్లబ్ నూతన కమిటీ ప్రతినిధులు మంగళవారం ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి నూతన కమిటీ ప్రతినిధులను ఘనంగా సత్కరించారు.మీడియా సమావేశాలు,ఇతర కార్యక్రమాలు నిర్వహించుకునేలా అనువైన భవనాన్ని నిర్మించాలని ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డిని క్లబ్ ప్రతినిధులు కోరారు.ప్రతినిధుల కోరిక మేరకు పరమేశ్వర్ రెడ్డి సంబంధిత అధికారులతో మాట్లాడి చెప్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఉప్పల్ ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## కేశవపట్నం సమ్మక్క సారలమ్మ జాతర ఆదాయం రూ.15,93,152

**శంకరపట్నం : వాస్తవం**



కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కేశవపట్నంలో నిర్వహించిన శ్రీ సమ్మక్క..సారలమ్మ జాతర ద్వారా మొత్తం రూ. 15,93,152 ఆదాయం వచ్చినట్లు జాతర కమిటీ చైర్మన్ గుర్రం స్వామి తెలిపారు. మండలంలోని వెలుగు కార్యాలయంలో మంగళవారం దేవదాయ శాఖ అధికారులు,గ్రామపంచాయతీ పాలకవర్గం,పోలీసుల సమక్షంలో సమ్మక్క..సారలమ్మ హుండీలను లెక్కించారు.ఈ సందర్భంగా ఆదాయ వివరాలను వెల్లడించారు. హుండీ ద్వారా రూ.9,25,092, వేలం ద్వారా రూ.1,91,500, ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.3,75,250, కేశఖండనటికెట్ల ద్వారా రూ.35,370, మొక్కుబడి టికెట్ల ద్వారా రూ.65,940 ఆదాయం వచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సురేఖ, ఎంపీడీవో కృష్ణప్రసాద్, దేవదాయ శాఖ ఇన్‌స్పెక్టర్ సత్యనారాయణ, ఈవో మారుతిరావు, సర్పంచ్ రాజేంద్రప్రసాద్, జాతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఫెర్టిలైజర్ యాప్ ద్వారా ఎరువుల విక్రయాలు



**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రూపొందించినఫెర్టిలైజర్ యాప్ ద్వారా రైతులు ఎరువులు కొనుగోలు చేస్తున్నారని రాజన్న సిరిసిల్ల జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం తెలిపారు.జిల్లాలోని అన్ని ఫెర్టిలైజర్ షాప్‌లు,ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలోని రైతులు యాప్ ద్వారా 13,381 ఎరువుల బస్తాలు బుకింగ్ చేశారని,9,436 బస్తాలు కొనుగోలు చేశారని వెల్లడించారు.అన్ని చోట్ల రైతులకు సహాయం అందించేందుకు హెల్ప్ డెస్క్,ఒక సహాయకుడు ఉంటారని పేర్కొన్నారు.జిల్లాలోని రైతులందరూ యాప్ లో యూరియా బుక్ చేసుకుని తీసుకోవాలని సూచించారు.జిల్లాలో ఎరువులకు కొరత లేదని స్పష్టంచేశారు

స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన

## మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు

**మియాపూర్ ట్రాఫిక్ సిఐ ప్రశాంత్**



**వాస్తవం : శేర్లింగంపల్లి**

మియాపూర్ ఆల్విన్ ఎక్స్ రోడ్ వద్ద మియాపూర్ ట్రాఫిక్ సిఐ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించినారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసినారు.7 రెండు చక్రాల వాహనాలు,6 మొత్తం 13 వాహనాలను మియాపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించినారు.ట్రాఫిక్ ఎస్ ఐ.విట్టల్,ఎస్ ఐ హరి శంకర్,పలువురు ట్రాఫిక్ పోలీసులు స్పెషల్ డ్రైవ్‌లో పాల్గొన్నారు.

క్యాన్సర్‌ను అంతం చేయడానికి

## అవగాహననే కీలకం




**వాస్తవం : సిరిసిల్ల**

క్యాన్సర్‌ను అంతం చేయడానికి అవగాహననే కీలకమని,ప్రారంభ దశలో గుర్తించి చికిత్స తీసుకుంటే జీవన ఆశలు పెరుగుతాయని లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్ అన్నారు.జిల్లా న్యాయ సేవాధికర సంస్థ ఆధ్వర్యంలో జిల్లా న్యాయ సేవాధికర సంస్థ అధ్యక్షురాలు,జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి నీరజ ఆదేశాలతో సీనియర్ సివిల్ జడ్జి, కార్యదర్శి, పి లక్ష్మణాచారి సమన్వయంతో మంగళవారం అంతర్జాతీయ క్యాన్సర్ దినోత్సవంను పురస్కరించుకొని సిరిసిల్ల పట్టణంలోని సుందరయ్య నగర్ లోనిప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ పథకాల ద్వారా ఉచిత న్యాయ సహాయం,చికిత్స సహాయం అందిస్తామని తెలిపారు. సదస్సులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు డాక్టర్ సాహితీ చింత,మెడికల్ ఆఫీసర్,న్యాయవాదులు ఆడెపు వేణు,బి వాణి,పి హెచ్ ఎం,ఏఎన్ఎంలు,ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# జైపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు కేజీబీవీ సందర్శించిన వైద్యాధికారి

వాస్తవం : జైపూర్



జైపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ముస్తఫాతో కలిసి వ్యాక్సినేషన్ కార్యక్రమాల పైన టీకాలు వాటి ప్రాముఖ్యత గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా 100% గర్భవతుల నమోదు టీకాలు ఇవ్వడం వాక్సినేషన్ విలువలను ఉంచుకొనడం వ్యాక్సిన్ తగు టెంపరేచర్ లో నిలువ చేయడము వ్యాక్సిన్ క్యారియర్ను తీసుకు వెళ్లేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలు ఐఎల్ఆర్ డీఫ్రిజిల ఉపయోగము తీసుకునే పిల్లల వివరములను యూవిన్ పోర్టల్ లో అప్లోడ్ చేయడము జాతీయ కార్యక్రమాలు వాటి ప్రాముఖ్యతను వాటి టార్గెట్లను సమీక్ష చేయడం జరిగినది అదేవిధంగా జైపూర్ కేజీబీవీ పాఠశాలను సందర్శించి పనిబా ప్రిన్సిపల్‌తో కలిసి పిల్లలకు ఆరోగ్య అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగినది ముఖ్యంగా ఆశ్రమ పాఠశాలలో కేజీబీవీలు ఆడపిల్లలు రక్తహీనత పడకుండా తగు పౌష్టికారాన్ని ప్రభుత్వం అందించే పౌష్టికారాన్ని సక్రమంగా తీసుకోవాలని ఆర్ బి ఎస్ కే వైద్యులు వైద్య సిబ్బంది ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి చెందిన ఆరోగ్య ఆశా కార్యకర్తలు సందర్శించాలని ఆదేశించారు అదేవిధంగా ముఖ్యంగా జాగ్రత్తలు తీసుకొనడం చేతులను శుభ్రంగా కడుక్కునడము వ్యక్తిగత పరిశుభ్రతను పాటించడము అదేవిధంగా మరుగుదొడ్డిని ఉపయోగించిన తర్వాత ఆహార పదార్థాలు తీసుకునేటప్పుడు సబ్బుతో కడుక్కునడము దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని పాఠశాలలో పరిశుభ్రత వాతావరణం అని చుట్టుపక్కల ఆహార పదార్థాలను పడవేయరాదని శుభ్రంగా ఉంచుకోవాలని రక్తహీనత పడకుండా వైద్యులు సూచించిన మందులు వాడాలని మలేరియా డెంగ్యూ చికెన్ గునియా లాంటివి జ్వరాలు దోమలు కుట్టడం ద్వారా వస్తున్నందున దోమలు కుట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలి వంట చేసే ప్రాంతంలో శుభ్రంగా ఆహార పదార్థాలను నిలువలను సక్రమంగా ఉంచుకోవాలి ముఖ్యంగా కోడిగుడ్లు ఇతరః మాంస ఆహార పదార్థాలు మండేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలి మంచినీటిని త్రాగే నీటిని మాత్రమే వంట కోసం ఉపయోగించాలి మంట పాత్రలు మరియు మంట సామాగ్రిని శుభ్రంగా ఉంచే విధంగా చర్యలు చేపట్టాలి వంటలు చేసేవారు శుభ్రత ఉన్నచో ఎలాంటి వ్యాధులు ప్రబలకుండా ఉంటుంది అని తాగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించినారు జిల్లాలో ఈ కార్యక్రమాలను అవగాహన కార్యక్రమాలను చేపట్టాలని బుక్క వెంకటేశ్వర్ జిల్లా మాస్ మీడియా అధికారికి ఆదేశించారు ఈ కార్యక్రమంలో డాక్టర్ వంశీకృష్ణ డాక్టర్ ముస్తఫా వైద్యులు వైద్య సిబ్బంది ఆరోగ్య కార్యకర్తలు లెక్చరర్లు జైపూర్ కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పనిబా పాల్గొన్నారు.

# ముంపు బాధలకు ముగింపు కాంగ్రెస్‌తోనే!

**8వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి గుగులోతు రమేష్**

**ముంపు బాధితుల కన్నీళ్లే నా రాజకీయ స్వరం**

**మల్లన్నసాగర్ బాధితులకు న్యాయం చేసే వరకు పోరాటం**

**గెలిస్తే సీఎం రేవంత్ రెడ్డి వద్దకే పల్లెపహాడ్ గోడు**

**ఒంటరి మహిళలు, వృద్ధుల పెన్షన్లే తొలి ప్రాధాన్యం**

**ఇది పదవి కోసం కాదు... ప్రజల జీవితాల మార్పు కోసం**

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి



మల్లన్నసాగర్ ప్రాజెక్టు పేరుతో బిఆర్ఎస్ ప్రభుత్వం ముంపు గ్రామాల ప్రజల జీవితాలను ఛిన్నాభిన్నం చేసిందని, బాధితులను బలవంతంగా గ్రామాల నుంచి తరలించి ఇప్పటికీ పూర్తి స్థాయి పునరావాసం, పరిహారం ఇవ్వకుండా మోసం చేసిందని 8వ వార్డు కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి గుగులోతు రమేష్ తీవ్రంగా మండిపడ్డారు. సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ 8వ వార్డు ఆర్ అండ్ ఆర్ కాలనీ పల్లెపహాడ్‌లో ఇంటింటి ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న అనంతరం మీడియాతో మాట్లాడుతూ... ముంపు బాధితుల కన్నీళ్లే నా రాజకీయ స్వరం అని ఆయన స్పష్టం చేశారు. మల్లన్నసాగర్ ప్రాజెక్టుల కారణంగా ఇళ్లు కోల్పోయిన పేదల గోడు వినకుండా గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ఎన్నికల్లో 8వ వార్డు నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున తనను ప్రజలు గెలిపిస్తే, నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వద్దకు వెళ్లి పల్లెపహాడ్ సహా ముంపు గ్రామాల బాధలు, సమస్యలను ఒక్కొక్కటిగా వినిపిస్తానని గుగులోతు రమేష్ స్పష్టం చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు సీఎం స్థాయిలోనే పోరాటం కొనసాగుతుందని తేల్చి చెప్పారు. నేను గెలిస్తే ఫ్లెక్సీలు, ఫొటోలు, ప్రచారానికే పరిమితమయ్యే నాయకుడిని కాను. వార్డులోని ప్రతి ఇంటికి నేను అందుబాటులో ఉంటాను. త్రాగునీటి కొరత, డ్రైనేజ్ సమస్యలు, రోడ్లు, పారిశుధ్యం వంటి మౌలిక వసతులపై మొదటి రోజు నుంచే పోరాటం చేస్తాను అని ఆయన హామీ ఇచ్చారు. అలాగే ఒంటరి మహిళలు, వృద్ధులు, పేద కుటుంబాలకు అర్హత మేరకు పెన్షన్లు అందేలా ప్రభుత్వంతో నిరంతరం సమన్వయం చేస్తానని తెలిపారు. మహిళల కష్టం, వృద్ధుల గౌరవమే తన రాజకీయ లక్ష్యమని అన్నారు. ఇది పదవి కోసం చేసే పోరాటం కాదు..ప్రజల జీవితాల్లో నిజమైన మార్పు తీసుకురావడానికి చేసే పోరాటం. ఈ ఎన్నికల్లో నాకు ఆశీర్వాదం ఇచ్చి గెలిపిస్తే, మీ సమస్యలే నా స్వరం అవుతాయి అని వార్డులోని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మ ఉమేష్ యాదవ్, శివలింగ స్వామి, కిషన్ గౌడ్, గొడుగు రాజాం, చింతగింది శీను, కర్ణాకర్, కొమ్ము బాబు, కుమ్మరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# మానసిక,శారీరక ఎదుగుదలకు క్రీడలు ఎంతో ముఖ్యం

**అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్‌లి**

వాస్తవం : రామగుండం రూరల్




పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం అంతర్గాం మండల కేంద్రంలోని టీ టీ ఎస్ అంతర్గాం జిల్లా ప్రజా పరిషత్ పాఠశాలలో టీ టీ సీఎం కప్ ఆటల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అంతర్గం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అటువంటి పల్లెల నుంచి ప్రపంచ స్థాయి విజేతల కొరకు సి.ఎం.కప్ మండల స్థాయి ఆటల పోటీలు కబడ్డీ,కోకో,వాలీబాల్,లాంగ్ జంప్, రన్నింగ్ పోటీలు నిర్వహించడం జరిగిందని,క్రీడలలో గెలుపొందిన క్రీడా కారులకు బహుమతి ప్రదానోత్సవం అంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్ చేతుల మీదుగా బహుమతులు బహూకరించడం జరిగింది. ఈ కార్యక్రమములో అంతర్గాం,బ్రాహ్మణపల్లి,పోట్యాల గ్రామాల క్రీడాకారులు పాల్గొన్నారు. అనంతరం గెలుపొందినటువంటి క్రీడాకారులను ప్రోత్సహిస్తూ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలోఅంతర్గాం తహసిల్దార్ తూము రవీందర్ పటేల్, ఎం.పి.డి.ఓ. తిరుపతి, ఎం.ఇ.ఓ. ఏకాంబరం, పి.ఇ.టి.లు శోభారాణి, తిరుపతి, మౌనిక, నిర్మల అంతర్గాం, బ్రాహ్మణపల్లి, పోట్యాల గ్రామాల క్రీడాకారులు,యువకులు పాల్గొన్నారు.

# రామగుండంలో రౌడీయిజం

**బీ.ఆర్.ఎస్ అభ్యర్థులను బెదిరిస్తూ నామినేషన్ల విత్ డ్రాలు చేయిస్తున్న ఎమ్మెల్యే**

**పోలీసుస్టేషన్‌లకు పిలిపించి బెదిరింపులు**

**పోలీసులా... కాంగ్రెస్ పార్టీ సేవకులా**

**రామగుండంలో ప్రజాస్వామ్యం ఉందా**

**రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్**

**వాస్తవం : గోదావరిఖని ఆర్సీ**

గత అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తాము చెప్పిన విధంగానే జాఫర్ జామానాకు మించి రామగుండం నియోజ కవర్గంలో ఎమ్మెల్యే మాక్కాన్ సింగ్ గుండా యిజం చేస్తున్నాడు... ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ పార్టీని ఎదుర్కోలేక బీ.ఆర్.ఎస్ పార్టీ అభ్యర్థులను బెదిరించి గెలిచామని ఎ మ్మెల్యే మాక్కాన్ సింగ్ సంబరపడిపో తున్నారని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ధ్వజమెత్తారు. ఎన్నికల్లో బీ.ఆర్.ఎస్ అంటే కోరుకంటి చందర్ అంటే ఎంటో చూపిస్తానని రామ గుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. మంగళవారం గోదావరిఖని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను పోలీస్ స్టేషన్ ల పిలిపించి కొందరు పోలీ సు అధికారులు వారిని భయభ్రాంతులకు గురిచేసి నామినేషన్లు విత్ డ్రా చేసు కోవాలని భయపెడుతున్నర న్నారు. రామగుండం నియో జకవర్గంలో పోలీసులు కాం గ్రెస్పార్టీకి సేవకులుగా మారిపోయారని వారి సేవలో వీరు తరలిస్తున్నారన్నారు. రెండు సంవత్సరాలకాంగ్రెస్ పాలన అంతా నియంత దుర్మార్గ పాలన సాగుతోం దని మున్సిపల్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్కు చరమ గీతం పాడుతారన్నారు. ఎన్నికల్లో గెలి చే దమ్ము ధైర్యం లేని మాక్కాన్ సింగ్ మా పార్టీ అభ్య ర్థులను భయపెట్టి బెదిరింపులు ఎన్నికలనుండి విత్‌డ్రాలు చేయించి సంబ రపడిపోతున్నారు అని ఈ ఎన్ని కల్లో కోరు కంటి చంద ర్ అంటే ఏంటో చూపిస్తానని హెచ్చరించారు.పోలీసులు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను పోలీస్ స్టేషన్‌లకు పిలిపిం చి కేసులు పెడతామని భయపెట్టే సంస్కృతి ఎక్కడైనా ఉందా అని ఆయన ప్రశ్నించారు ఎమ్మెల్యే మక్కాన్సింగ్ చెప్పిన మాటలకు తోకాడి స్తూ పోలీసులు వ్యవహ రించడం సిగ్గుచేటన్నారు.రామగుండం కార్పొరేషన్ పరిధిలో ఉన్న ప్రజలు అన్నీ గమ నిస్తున్నారనిఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పి బీ.ఆర్.ఎస్ పార్టీకి పట్టం కడతారని అన్నారు. మాజీ డిప్యూటీ మేయర్ నడిపెల్లి అభిషేక్ రావు, నాయకులు గోపు అయులయ్య యాదవ్ నడిపె ల్లి మురళీధర్ రావు నారాయణదాసు మారుతి, చల్లా రవీందర్ రెడ్డి దుర్గా రావు చెలకలపల్లి శ్రీనివాస్ పిల్లి రమేష్ బుర్ర శంకర్ గౌడ్ బుర్రి వెంకటేష్ ఆవునూరి వెంకటేష్ బచ్చాల రాములు తదితరులు పాల్గొన్నారు.




# కేంద్ర బడ్జెట్లో విద్యా వ్యవస్థ మరోసారి బలి

**విద్యారంగాన్ని కార్పొరేట్ లాభాల దిశగా నడిపించడమే ధ్యేయమా**

**నిరుద్యోగ యువతకు ఉపాధి లేదు, ఉద్యోగం లేదు, చివరికి నిరాశ -నిస్పృహలేనా**

వాస్తవం : మందమర్రి

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2026 సంవత్సరానికి గాను, తాజా బడ్జెట్ దేశ విద్యార్థుల భవిష్యత్తును పక్కన పెట్టి, విద్యారంగాన్ని కార్పొరేట్ లాభాల దిశగా నడిపిం చే విధంగా ఉందంటున్నారు విద్యావేత్తలు, మేధావులు. ?53 లక్షల కోట్లకు పైగా మొత్తం బడ్జెట్‌లో విద్యారం గానికి కేటాయింపులు అత్యంత తక్కువగా ఉండటం ఆందోళనకరమన్నారు. బడ్జెట్లో విద్యకు కనీసం 10 శాతం నిధులు కేటాయించాల్సి ఉన్నప్పటికీ, కేంద్ర ప్రభుత్వం వాటిని పూర్తిగా విస్మరించడం విద్యపై నిర్లక్ష్యా న్ని స్పష్టంగా చూపుతోందన్నారు.నిరుద్యోగ సమస్య తీ వ్రంగా ఉన్నప్పటికీ, యువతకు ఉపాధి కల్పించే స్పష్టమైన కార్యాచరణ ఈ బడ్జెట్‌లో కనిపించకపోవడానికి కారణాలు ఏమిటి.ప్రతి సంవత్సరం రెండు కోట్ల ఉద్యో గాలు కల్పిస్తామని ఇచ్చిన హామీలు అమలుకాకపోవ డంతో.. నిరుద్యోగ యువత తీవ్ర నిరాశ -నిస్పృహలకు లోనవుతున్నారు. ఇప్పటికే నిత్యావసర వస్తువులపై జీఎ స్టీ భారాన్ని తగ్గించకపోవడం వల్ల సామాన్య ప్రజలపై మరింత ఆర్థిక భారం పడుతోందన్నారు.వికసిత్ భారత్ నినాదాలకు విరుద్ధంగా, ప్రభుత్వ విశ్వవిద్యాలయాలు, కళాశాలలు, పాఠశాలల్లో మౌలిక వసతుల కొరత, అధ్యాపకుల ఖాళీలతో సరైన విద్య అందిపుచ్చుకోలేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా, వాటి అభివృద్ధికి అవసరమైన నిధులు కేటాయించడంలో కేంద్ర ప్రభు త్వం విఫలమైందని వాపోతున్నారు. నూతన విద్యా వి ధానంలో ఉన్న లోపాలపై ఇప్పటికీ స్పష్టత ఇవ్వకపోవ డానికి కారణాలు ఏమిటో అర్థం కావట్లేదు అంటున్నా రు.తెలంగాణ రాష్ట్ర విభజన హామీల ప్రకారం రాష్ట్రానికి కేటాయించాల్సిన, ఐఐటి, ఐఐఎం, జాతీయ విద్యాసంస్థ లు, నవోదయ పాఠశాలల ఏర్పాటు విషయంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం వహించడం అంతేకాకుండా తెలం గాణ రాష్ట్రం పట్ల వివక్షను చూపుతోందంటూ ఆవేదన చెందుతున్నారు.ఈ బడ్జెట్ విద్యార్థులు, నిరుద్యోగ యు వత ఆకాంక్షలకు పూర్తిగా వ్యతిరేకమని పేర్కొంటూ, వి ద్యారంగానికి తగిన నిధులు కేటాయిస్తూ..బడ్జెట్‌ను పునఃసమీక్షించాలని విద్యార్థి లోకం డిమాండ్ చేస్తున్నారు.



## ఈ సమస్యని పరిష్కరించండి

**అధికారులను కోరుతున్న ఎల్.ఎన్. నగర్ వాసులు**



**వాస్తవం : జూబ్లీహిల్స్**

రోడ్లు వేశారు.రోడ్ల కోసం తవ్విన రాళ్లు మట్టిని మరి చారు.వాస్తవంగా రోడ్డు వేసిన 15 రోజుల్లో రాళ్లు, మ ట్టి తీసివేసే ప్రక్రియ ఉన్నా,గత రెండు నెలల(2025) కిందట జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూ డ డివిజన్ పరిధిలోని లక్ష్మీనరసింహ నగర్ (ఎల్.ఎన్. నగర్ ) 8-3-237/7 నివాసాల ప్రాంతాల మధ్య ఉన్న రోడ్డుని వేశారు. కానీ గుంతలు తొవ్విన తర్వాత వచ్చే రాళ్లు, మట్టి తీసుకెళ్లకుండా కాలయాపన చేస్తు న్నారు కాంట్రాక్టర్లు. రోడ్డు వేపించిన అధికారులను అడగాలో, రోడ్డు వేసిన కాంట్రాక్టర్ ని అడగాలో తెలి యక ఇబ్బంది పడుతున్నారు ఎల్ నగర్ గల్లీ వాసు లు.ఈ రోడ్డులో నడిచేటప్పుడు ఇక్కడున్న కంకర రాళ్లు తగిలి గాయాలైన సందర్భాలు ఉన్నాయి. ఏది ఏమైనా మట్టి కంకర రాళ్లు ఉన్న ఈ దిబ్బను తీయాలని ఎల్ ఎన్ నగర్ గల్లీ వాసులు వాస్తవం పత్రిక ద్వారా కోరు తున్నారు.ఈ సమస్యను పరిష్కరించాలని అధికారు లను కోరుతున్నారు గల్లీ వాసులు.

## మత్తుపదార్థాలపై అవగాహన

**వాస్తవం : కోనరావుపేట**



కోనరావుపేట, రుద్రంగి మండలా ల్లోని ప్రభుత్వ జూనియర్ కళాశా లల్లో మంగళవారం విద్యార్థులకు పరీక్షల ఒత్తిడి నివారణ, మానసిక ఆరోగ్య, మత్తుపదార్థాల దుష్ప్ర భావాలపై అవగాహన కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా మానసిక ఆరో గ్య కార్యక్రమం నుండి డాక్టర్ ప్రవీ ణ్ కుమార్ ముఖ్య వక్తగా పాల్గొని, పరీక్షల సమయంలో విద్యార్థులు ఎదుర్కొనే ఒత్తిడి, ఆందోళన, డిప్రె షన్ వంటి సమస్యలను ఎలా ఎదుర్కోవాలో వివరించారు.

## చందుర్తిలో రైతు హఠాన్మరణం

వాస్తవం : చందుర్తి



చందుర్తి మండల కేంద్రానికి చెందిన చిర్రం మల్లేశం అనే రైతు మంగళవారం హఠాన్మరణం చెం దాడు.మల్లేశం ఉన్నట్లుండి ఆక స్మికంగా మృతి చెందడంతో కుటుంబ సభ్యుల్లో,గ్రామంలో విషాదం నెలకొంది.

# మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను పరిశీలించిన అదనపు కలెక్టర్

### భీమేశ్వర ఆలయంలో పూజలు

వాస్తవం : వేములవాడ

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో రానున్న మహాశివరాత్రి జాతర ఏర్పాట్లను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భీమేశ్వర ప్రధాన ఆలయానికి వచ్చే భక్తులు,వృద్ధులు,దివ్యాంగులకు సౌకర్యవంతమైన దర్శనం కల్పించేందుకు వీల్‌చైర్ సదుపాయంతో నూతనంగా ఏర్పాటు చేసే ర్యాంపును పరిశీలించారు. అలాగే లడ్డూ కౌంటర్,పార్కింగ్ ప్రాంతాలు,క్యూ లైన్లు,చలువ పందిళ్లు, టెంట్లు,వీఐపీ రోడ్డు,టాయిలెట్స్,శివార్చన స్టేజీ, నూతనంగా ఏర్పాటు చేయనున్న క్యూ లైన్లు, పార్వతీపురం ధర్మశాల రోడ్డుతోపాటు ఆలయ పరిసరాల్లోని వివిధ ప్రాంతాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించారు. భీమేశ్వర స్వామి వసతి గృహంలో ఏర్పాటు చేసిన ప్రోటోకాల్ కార్యాలయంలో 1000 రూపాయలు వేద ఆశీర్వచనం,500 రూపాయలు స్పెషల్ కోడె,300 రూపాయలు స్పెషల్ దర్శనం టికెట్స్ అందుబాటులో ఉన్నట్లు అధికారుల ద్వారా తెలుసుకున్నారు.

**భీమేశ్వర ఆలయంలో పూజలు**

అనంతరం శ్రీ భీమేశ్వర స్వామివారిని అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం స్వామివారి మండపంలో ఆలయ ఈవో శ్రీమతి ఎల్ రమాదేవి స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బీ డీఈలు



శాంతయ్య, వరప్రసాద్, ఆలయ డీఈలు రఘునందన్, మైపాల్ రెడ్డి, ఏఈఓలు జయకుమారి, శ్రావణ్ కుమార్, బ్రహ్మం అన్న శ్రీనివాస్, ఆలయ అర్చకులు, వేద పండితులు , ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాలు,కౌంటింగ్ సెంటర్ల పరిశీలన

వాస్తవం : మరిపెడ

మహబూబాబాద్, మరిపెడ లో నిర్వహిస్తున్న మున్సిపల్ ఎన్నికల ప్రక్రియన ఏర్పాట్లను మంగళవారం మరిపెడ మండల కేంద్రంలోని జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రం,సెంట్ అగస్టిన్ హై స్కూల్ కౌంటింగ్ కేంద్రంను పరిశీలించారు,ఎన్నికల కమిషన్ సూచనల ప్రకారం అధికారులు పక్కాగా సౌకర్యాలనుకల్పించాలని,ఎన్నికల ప్రక్రియ ప్రారంభం ముగిసే వరకు రిటర్నింగ్ అధికారులు,పోలింగ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని,ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తుగా ఏర్పాట్లు త్రాగునీరు, చైర్స్, టెంట్స్, దివ్యాంగుల కోసం వీల్ చైర్స్,ప్రతి పోలింగ్ కేంద్రం వద్ద వైద్య బృందం ఉండే విధంగా చూసుకోవాలని తెలిపారు,పోలింగ్ ముగిసిన అనంతరం కౌంటింగ్ కేంద్రానికి తరలించే క్రమంలో రిటర్నింగ్ అధికారులు పోలీస్ భద్రతా సిబ్బంది మధ్య పోలింగ్ బాక్సులు తరలించాలని,అభ్యర్థులకు



సంబంధించి ప్రచార ముందస్తు అనుమతులు,ఖర్చుల వివరాలు,తదితర అనుమతులను సమయంలోగా తీసుకునే విధంగా అభ్యర్థులకు విస్తృత ప్రచారం కల్పించాలని తెలిపారు,మరిపెడ కేంద్రంలోని సెంట్ ఆగస్టిన్ హై స్కూల్లో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు, కౌంటింగ్ సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు,జనరల్ అబ్జర్వర్ వెంట నోడల్ ఆఫీసర్ కృష్ణవేణి,స్థానిక మున్సిపల్ కమిషనర్, తహసిల్దార్ సంబంధిత ఎన్నికల విభాగం సిబ్బంది కృష్ణ ప్రసాద్,ప్రవీణ్‌ఉన్నారు.

పని ప్రదేశాల్లో మహిళలను లైంగిక వేధింపులపై

# చట్టపరమైన చర్యలు తీసుకుంటాం

### జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్

వాస్తవం : జైపూర్

ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాలు,పని ప్రదేశాలలో మహిళలను లైంగికంగా వేధించే వారిపై పోష్ యాక్ట్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు. మహిళలు లైంగిక వేధింపుల నిరోధక చట్టం పాష్-2013 పై అవగాహన కలిగి ఉండాలని,పని ప్రదేశాలలో మహిళలకు భద్రత,గౌరవం,సమానత్వం కల్పించడమే లక్ష్యంగా చట్టం రూపొందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ,ప్రైవేట్ పరిశ్రమలలో,వాణిజ్య, వ్యాపార సముదాయాలలో,షాపింగ్ మాల్స్,జిన్నింగ్ మిల్లులు,ఇతర పని ప్రదేశాలలో పని చేసే మహిళలు లైంగిక వేధింపులకు గురైతే బాధిత మహిళలు నిర్భయంగా అంతర్గత ఫిర్యాదు కమిటీకి ఫిర్యాదు చేయవచ్చని,పోష్ చట్టం 2013 ద్వారా న్యాయం పొందవచ్చని తెలిపారు. ఫిర్యాదు పై కమిటీ నిర్ణీత కాలంలో విచారణ పూర్తి చేసి తగు చర్యలు తీసుకుంటుందని, అవసరమైతే పోలీస్ కేసు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి కార్యాలయంలో, పని ప్రదేశాలలో అంతర్గత కమిటీలు ఏర్పాటు చేయాలని, మహిళలపై లైంగిక వేధింపుల నిరోధానికి అందరం సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు. మహిళలపై లైంగిక వేధింపుల నివారణ చట్టాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా మహిళా సాధికారత కేంద్రం ద్వారా విస్తృతస్థాయిలో చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. పోష్ చట్టం,అంతర్గత ఫిర్యా



దు కమిటీ ఉద్దేశం,హక్కులు,ఫిర్యాదు విధానం, కమిటీ నిర్మాణం,బాధ్యతలు వంటి అంశాలపై అధికారులు, ఉద్యోగులకు స్పష్టమైన అవగాహన కల్పించడం జరుగుతుందని, కమిటీ వివరాలను నిర్దిష్ట ఫారం ద్వారా సేకరించి సంబంధిత సమాచారాన్ని షీ బాక్స్ పోర్టల్‌లో నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలలో ఇప్పటివరకు 47 అంతర్గత ఫిర్యాదు కమిటీలు ఏర్పాటు చేయడం జరిగిందని,వీటిలో ప్రభుత్వ జిల్లా స్థాయి కార్యాలయాలలో 30 కమిటీలు,ఉప జిల్లాస్థాయి కార్యాలయాలలో 16, ప్రైవేట్ సంస్థలు,షాపింగ్ మాల్స్,దుకాణాలలో 1 కమిటీ పనిచేస్తున్నాయని తెలిపారు. ప్రైవేట్ సంస్థలు తమ సంస్థలలో కమిటీలను ఏర్పాటు చేయాలని,జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయం,షీ బాక్స్ పోర్టల్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. పోష్ చట్టం అమలుతో మహిళలకు పని ప్రదేశాలు సురక్షితంగా మారుతాయని,ప్రతి మహిళ తన హక్కులను తెలుసుకొని ధైర్యంగా ముందుకు రావాలని తెలిపారు.

## సాక్షి మెటీరియల్‌తో భయం దూరం



వాస్తవం : జగదేవపూర్

సాక్షి పత్రిక ఆధ్వర్యంలో నిపుణుల చేత తయారు చేయబడిన పదవ తరగతి మోడల్ పేపర్స్ బుక్లెట్స్ ను తిమ్మాపూర్ జెడ్ పి హెచ్ ఎస్ హైస్కూల్లో పదో తరగతి విద్యార్థులకు స్థానిక సర్పంచ్ పోసానిపల్లి రాజు ముఖ్య అతిథిగా హాజరై అందివ్వడం జరిగింది. ఈ సందర్భంగా పోసానిపల్లి రాజు మాట్లాడుతూ పదవ తరగతి విద్యార్థులు ఎలాంటి భయం లేకుండా ఒక ప్రణాళికతోటి చదువుకోవాలని సూచించారు సాక్షి దినపత్రిక ద్వారా అందించిన మోడల్ పేపర్స్‌ను విద్యార్థులందరూ ఉపయోగించుకోవాలని సూచించారు ఈ సమయంలో సాక్షి దినపత్రిక అందించిన బుక్లెట్ విద్యార్థులకు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో జడ్.పి. హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ సాక్షి దినపత్రిక సర్కులేషన్ నియోజకవర్గ ఇన్చార్జి చిన్న రాజు గారి కిషన్ గ్రామ పాలన అధికారి శివకుమార్ మాజీ సర్పంచ్ శ్రీశైలం విద్యా కమిటీ అధ్యక్షులు కొంతం కృష్ణంరాజు విద్యా కమిటీ కోశాధికారి కొంతం కిష్టయ్య కల్చరర్, స్పోర్ట్స్ కమిటీ సభ్యులు బచ్చలి దినేష్ వీరభద్రుని కుమార్ బోన్ల కనకయ్య రాసముల్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రాజరాజేశ్వర ఆలయంకు

# మట్టి రోడ్డు



లక్ష్మణ్ చందా : వాస్తవం

మహాశివరాత్రి పురస్కరించుకొని భక్తుల సౌకర్యార్థం నర్సాపూర్ నుంచి బాబా పూర్ శ్రీ రాజరాజేశ్వర ఆలయం వరకు మట్టి రోడ్డు పనులను ప్రారంభించినట్లు సర్పంచ్ మల్లేష్ యాదవ్ తెలిపారు శివరాత్రికి స్వామి వారి దర్శనానికి వచ్చే భక్తుల రవాణా ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ఈ చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు ఈ నెలలో జరిగే ఉత్సవాలకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉన్నందున పనులను త్వరితగతిన పూర్తి చేస్తామన్నారు.

# యువతను విస్మరించిన యూనియన్ బడ్జెట్

**డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పఠాని శ్రీను**

**వాస్తవం : మాడుగులపల్లి**

యూనియన్ బడ్జెట్ 2026 యువతను పూర్తిగా విస్మరించిందని డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు పఠాని శ్రీను అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ ఉద్యోగాలను సృష్టించేందుకు ఈ బడ్జెట్ ఎలాంటి స్పష్టమైన ప్రణాళికను చూపలేదన్నారు. యువతకు ఉపాధి కల్పన కోసం బడ్జెట్‌లో నిధులు కల్పించలేదన్నారు. రాష్ట్రాలకు కేంద్రం ఇచ్చే నిధులు తగ్గించడంతో రాష్ట్రాలు విద్య, ఉపాధి రంగాలకు ఖర్చు చేయడం కష్టమవుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ ప్రయోజనాలను కాపాడుతూ సంక్షోభ భారాన్ని నిరుద్యోగ యువత పై మోపడం సరికాదన్నారు. ప్రభుత్వ రంగ ఉద్యోగాలను విస్తరించేందుకు ప్రతిపాదనలు లేవని తెలిపారు. దేశం ఎదుర్కొంటున్న అసలు సవాళ్ళను ఈ బడ్జెట్ పూర్తి విఫలమైందని అన్నారు. ఈ బడ్జెట్ పూర్తి ప్రజా, కార్మిక, యువత సమాఖ్య వ్యవస్థకు ఈ బడ్జెట్ వ్యతిరేకంగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త ఉద్యోగాలను కల్పించకపోగా ఉన్న కంపెనీలు ప్రైవేటు పరం చేయడం వల్ల ఉన్న ఉద్యోగాలను కూడా తీసివేస్తున్నారన్నారు. బడ్జెట్‌లో కూడా ఇలా యువతకు మొండి చేయి చూపించడం యువతను మోసం చేయడమే అన్నారు. మొత్తానికి ఈ బడ్జెట్‌లో సమస్యల పరిష్కారాల కు బదులు నినాదాలు మాత్రమే ఉన్నాయని, ఈ బడ్జెట్ పూర్తిగా దేశ యువతను విస్మరించిందని వ్యతిరేకించారు



# ఎన్నికల ప్రచార ఖర్చులు పకడ్బందీగా నమోదు చేయాలి

**జిల్లా మున్సిపల్ ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

రాజన్న సిరిసిల్ల జిల్లాలోని మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీల పరిధిలో ఎన్నికల వ్యయాలపై పకడ్బందీగా పర్యవేక్షణ చేపట్టాలని వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్ ఆదేశించారు. జిల్లాలోని సిరిసిల్ల, వేములవాడ మున్సిపాలిటీలను మంగళవారం రాజ్ కుమార్ సందర్శించి, ఎన్నికల అధికారులు, సహాయ వ్యయ పరిశీలకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అభ్యర్థుల ఎన్నికల వ్యయాల నమోదు, లెక్కల నిర్వహణ, రోజువారీ వ్యయ నివేదికల సమర్పణ విధానం వంటి అంశాలపై సవివరంగా చర్చించారు. ఎన్నికల సమయంలో అభ్యర్థులు ఖర్చును నిబంధనల ప్రకారం నమోదు చేయాలని, వ్యయ రిజిస్టర్లు రోజువారీగా అప్డేట్ చేయాలని ఆయన సూచించారు. ప్రచార కార్యక్రమాలు, వాహనాల వినియోగం, ప్రచార సామగ్రి, సభలు, సమావేశాలు తదితర ఖర్చులపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్లు, స్టాటిక్ సర్వైలెన్స్ టీమ్స్ సమన్వయంతో పనిచేసి అక్రమ ఖర్చులు, అనుమానాస్పద లావాదేవీలను గుర్తించాలని తెలిపారు. అభ్యర్థులకు ఎన్నికల వ్యయాలపై పూర్తి అవగాహన కల్పించడంతో పాటు, వారు సమయానికి ఖర్చుల వివరాలను సమర్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. శిక్షణలో నోడల్ అధికారులు నవీన్ కుమార్, భారతి పాల్గొన్నారు.



# సీఎంఆర్ డెలివరీ గడువులోగా పూర్తి చేయాలి



**జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

సీఎంఆర్ (కస్టమ్ మిల్డ్ రైస్) డెలివరీ గడువులోగా పూర్తయ్యేలా ప్రణాళిక సిద్ధం చేసుకుని లక్ష్యాన్ని చేరుకోవాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సీఎంఆర్ డెలివరీపై రైస్ మిల్లుల యజమానులతో మంగళవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి ఇంచార్జి కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. 2024--25 ఖరీఫ్ సీజన్, 2024-25 రబీ సీజన్‌కు మిల్లుల వారీగా వారికి కేటాయించిన ధాన్యం, డెలివరీ చేయకుండా పెండింగ్‌లో ఉన్న ధాన్యం వివరాలపై సుదీర్ఘంగా చర్చించారు. రైస్ మిల్లుల వారీగా నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా గడువులోగా పూర్తి చేసేలా నిరంతర పర్యవేక్షణ చేయాలని అధికారులను జిల్లాఇంచార్జి కలెక్టర్ ఆదేశించారు. మిల్లర్లు నిబంధనల ప్రకారం సీఎంఆర్‌ను సమయానికి డెలివరీ చేయాలని సూచించారు. నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.



ఖరీఫ్ 2024-25 సీజన్ కు సంబంధించిన ధాన్యం ప్రభుత్వానికి అప్పగించడానికి 16-02-2026 చివరి తేదీ అని, రబీ 2024-25 సీజన్ కు సంబంధించిన ధాన్యం ప్రభుత్వానికి అప్పగించడానికి 28-02-2026 చివరి తేదీ అని వెల్లడించారు. జిల్లాకు కేటాయించిన సీఎంఆర్ లక్ష్యాన్ని పూర్తి చేయడం మిల్లర్లు బాధ్యతగా భావించాలని సూచించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని వచ్చే సీజన్ లో లక్ష్యాన్ని సమర్థవంతంగా చేరుకునేలా ముందుచూపుతో వ్యవహరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జి జిల్లా పౌర సరఫరాల అధికారి రాధాబాయి, పౌర సరఫరాల శాఖ మేనేజర్ రజిత, పాల్గొన్నారు.

# విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

**జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి**



**వాస్తవం : దౌల్తాబాద్**

ప్రతి విద్యార్థి పై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఉప్పరపల్లి, గువ్వలేగి, గోవిందాపూర్, పోసానిపల్లి, గౌడుగుపల్లి, మల్లేశం పల్లి పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫౌండేషనల్ లిటరసీ స్టడీ జాతీయస్థాయి సర్వే మూడో తరగతికి సంబంధించిన పరీక్ష కోసం విద్యార్థులను సంసిద్ధం చేయాలని అన్నారు. విద్యార్థులతో ఆంగ్లం పాఠాలు చదివించి గణితంలో సమస్యలు చేయించి వారి అభ్యాస స్థాయిని చూశారు. విద్యార్థులందరికీ మాదిరి పరీక్షలు నిర్వహిస్తూ జాతీయస్థాయి పరీక్షలకు పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే పాఠశాల ఆవరణ పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. గోవిందాపూర్ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వహణను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు పాఠశాలల్లోని షెడ్యూల్ కులాల విద్యార్థులకు ప్రీ మెట్రిక్ స్కాలర్షిప్‌ల కోసం అందరు దరఖాస్తు చేసుకునేలా ఉపాధ్యాయులు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కనకరాజు వివిధ పాఠశాలల ఉపాధ్యాయుల రూప్ సాగర్, రజిత, మాధురి, బాల్రెడ్డి, ఉమారాణి, దేవి సింగ్, మమత, మౌనిక సిఆర్పిలు రాజు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

**పదవ తరగతి విద్యార్థులకు**

# స్టడీ మెటీరియల్ పంపిణీ



**వాస్తవం : కుత్బుల్లాపూర్ టౌన్**

విద్యార్థులు బాగా చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఎన్ఎస్ యుఐ మాజీ రాష్ట్ర అధ్యక్షులు కూన రాఘవేందర్ గౌడ్ అన్నారు. షాపూర్ నగర్ లోని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు కాకతీయ ఐఐటి కాలేజ్ స్టడీ మెటీరియల్‌ను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించిన మండలానికి జిల్లా స్థాయిలో మంచి పేరు తీసుకరావాలన్నారు. విలువైన స్టడీ మెటీరియల్ అందజేసిన సిపిఎం లక్ష్మణ్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# అత్యవసర సమయంలో ప్రతీ నిమిషం విలువైనదే



వాస్తవం : రామగిరి

ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలు కాపాడడానికి అత్యవసర సమయంలో కమ్యూనికేషన్,ట్రాన్స్ పోర్ట్ వ్యవస్థ చాలా కీలకమని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు అన్నారు. మంగళవారం రామగుండం-3,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలోని స్థానిక సింగరేణి డిస్పెన్సరీ నందు ఏర్పాటు చేసిన ఇంటర్కమ్ టెలిఫోన్ సౌకర్యాన్ని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాలు కాపాడడానికి అత్యవసర సమయంలో కమ్యూనికేషన్,ట్రాన్స్ పోర్ట్ వ్యవస్థ ప్రతి నిమిషం చాలా కీలకమని,అనారోగ్యంతో చికిత్స కోసం వచ్చిన వారికి వైద్య సిబ్బంది అన్ని రకాల సహాయ, సహకారాలు అందించి మెరుగైన వైద్యం అందించాలని,ఇంకా మెరుగైన వైద్య పరీక్షలు చేయడానికి కావలసిన నూతన వైద్య పరికరాలను ఏర్పాటు చేసుకుందామని,అట్టి పరికరాలను సద్వినియోగం చేసుకొని ఉద్యోగులకు మెరుగైన వైద్యం అందించాలని అన్నారు. అత్యవసర సమయాల్లో ఇంటర్కం టెలిఫోన్ నెంబర్ 593,594 లకు ఫోన్ చేయవచ్చునని,అదేవిధంగా ఎస్.టి.డి, సెల్ నుండి ఫోన్ చేసేవారికి 08728-260593, 08728-260594 నంబర్లకు ఫోన్ చేయవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు,ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి,కోట రవీందర్ రెడ్డి,అధికారుల సంఘం అధ్యక్షులు కోలా శ్రీనివాస్,ఎస్వోటుజిఎం బండి సత్యనారాయణ,ఐఇ డీజీయం బి.టి.మురళీకృష్ణ,పర్సనల్ విభాగధిపతి బి.సుదర్శనం,మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి,ఏరియా వర్క్ షాప్ డీజీయం రామ్ రెడ్డి తోపాటు ఇతర అధికారులు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తల్లి ప్రోత్సాహంతో

# పీహెచ్‌డి సాధించిన యువకుడు

**సుదమల్ల మల్లేశంకు రాజన్నపేట గ్రామస్తులు అభినందనలు**

**మార్గదర్శకులు శభాష్ మల్లేశం**

**వాస్తవం : ఎల్లారెడ్డిపేట**







తండ్రి లేక తల్లి రెక్కల కష్టంతో ప్రోత్సాహంతో ప్రభుత్వ పాఠశాలల్లో పట్టుదల శ్రద్ధతో చదివి ఉన్నత విద్య సాధించి యువకుడు ఎల్లారెడ్డిపేట మండలం రాజన్నపేట గ్రామానికి చెందిన సుదమల్ల మల్లేశం పీహెచ్ డి పట్టా పొందాడు. పేదరికాన్ని ఎదురించి పీహెచ్ డి సాధించిన మల్లేశంను సర్వత్ర అభినందించారు. రాజన్నపేట గ్రామానికి చెందిన సుదమల్ల వజ్రమ్మ-నారాయణ దంపతుల కు ఇద్దరు కుమారులు,పెద్ద కుమారుడు బాబు చిన్న కుమారుడు మల్లేష్. తండ్రి నారాయణ చిన్నప్పుడే చనిపోతే తల్లి వజ్రమ్మ కూలి పని చేసి చదివించింది. పేదరికంలో పెరిగినా చదువులో మాత్రం మల్లేష్ అతని అన్న బాబు ఎప్పుడు ముందు ఉండేవారు. పదవ తరగతి వరకు ఎల్లారెడ్డిపేట మండలం అల్మాస్ పూర్ ప్రభుత్వ పాఠశాలలో మల్లేశం చదువుకొని స్కూల్ ఫస్ట్ వచ్చాడు. ఆర్థికంగా ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఇంటర్, బీటెక్, ఎమ్ టెక్ పూర్తి చేశాడు. హైదరాబాద్ లోని ప్రముఖ సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈసిఈ విభాగానికి హెచ్ఓడి గా పనిచేస్తు అనురాగ్ విశ్వవిద్యాలయంలో పరిశోధనా విద్యార్థి సుదమల్ల మల్లేష్ "డీప్ లెర్నింగ్ ను ఉపయోగించి డీహేజింగ్ నుంచి ఉపగ్రహ చిత్రాల విజువలైజేషన్‌ను మెరుగుపరచడము" అనే అంశంపై పరిశోధన చేసి పర్యవేక్షకులు డాక్టర్ డి హరిప్రియ సమక్షంలో తీసిస్ ను సమర్పించిన తర్వాత, జనవరి 6 న డాక్టర్ తోశన్లాల్ మీన్వాల్, అసోసియేట్ ప్రొఫెసర్,ఎన్ ఐటి,రాయ్ పూర్,అనురాగ్ విశ్వవిద్యాలయ పరీక్షల డీన్ ప్రొఫెసర్ ముత్తా రెడ్డి,ఈ సి ఈ విభాగం అధిపతి డాక్టర్ హరికృష్ణ,డాక్టర్ డి హరిప్రియ, డాక్టర్ సికిందర్ బాబా,ఇతర విభాగాల అధిపతుల ప్రొఫెసర్ల ఆధ్వర్యంలో నిర్వహించిన వైవ వైస్ పరీక్షలో తన పరిశోధనను విజయవంతంగా వివరించి,సమర్థించాడు. పరీక్షకుల ప్యానెల్ సిఫార్సుల మేరకు,సుదమల్ల మల్లేషను డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పీహెచ్ డిని అవార్డు చేశారు. పేదరికానికి తలొగ్గక చదువుతో ఇతరులకు ఆదర్శంగా మారిన ఇద్దరిని రాజన్నపేట గ్రామస్తులు అభినందించారు. పేదరికాన్ని ఎదిరించి మల్లేశం మార్గదర్శకుడిగా విద్యార్థులు నిదర్శనంగా నిలవాలని కోరారు.


జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల

ప్రకటనల కోసం సంప్రదించండి

8074124190




### 28వ డివిజన్ కార్పొరేటర్‌గా గూడూరు లవన్ కుమార్‌ఎన్నికల ప్రచారం



వాస్తవం : రామగుండం

రామగుండం ఎన్నికల ప్రచారంలో 28వ డివిజన్ కార్పొరేటర్‌గా జర్నలిస్ట్ గూడూరు లవన్ కుమార్ ఒడియా క్యాంపులో శ్రీనగర్ కాలనీలో గడపగడపకు ప్రచారం చేస్తూ రోడ్డు డ్రైనేజీ లేక వృద్ధులకు పెన్షన్ రాలేక దుర్భర జీవితాలు గడుపుతున్నవారిని చూసి ఆవేదన వ్యక్తం చేశారు. ఒకసారి అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపెడతా..ఆదరించండి... ఓటేసి గెలిపించండన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు రాము. సోను. గన్న మహేష్. అరుణ్. రమేష్. లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

### ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి



వాస్తవం : కోనరావుపేట

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలని కోనరావుపేట మండలం మామిడిపల్లి సర్పంచ్ పన్నాల లక్ష్మారెడ్డి కోరారు. మండలంలోని మామిడిపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను మంగళవారం ప్రారంభించి లక్ష్మారెడ్డి మాట్లాడారు. ప్రభుత్వం ఉపాధి కూలీలకు పని కల్పిస్తూ వారికి చేదోడుగా నిలుస్తుందన్నారు. వ్యవసాయ పనులు లేకపోవడం కూలీలు ఇంటి వద్ద ఉండకుండా ఉపాధి హామీ పథకం ద్వారా పని కల్పించడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కాసర్ల పవిత్ర, వార్డు సభ్యులు బీరయ్య,కార్యదర్శి సతీష్,ఫీల్ అసిస్టెంట్ జవ్వాజి తిరుపతిగౌడ్ పాల్గొన్నారు.

### విద్యుత్ అధికారుల పజాబాట



వాస్తవం :మోత్కూర్

మంగళవారం ప్రజా బాట కార్యక్రమంలో భాగంగా మన మండల విద్యుత్ అధికారులు ఏ .డి .ఈ బాలు నాయక్,ఏ .ఈ ప్రభాకర్ రెడ్డి ,వారితోపాటు గ్రామ సర్పంచ్ జిట్ట సైదులు, ఉప సర్పంచ్ బండి లింగయ్య, వార్డు సభ్యులు రచ్చ శిరీష, చిందాల బీరుమల్లు, అక్కెనపల్లి లింగమ్మ ,నల్ల రాంనర్సయ్య, జిట్ట నరసయ్య ,జిట్ట సైదమ్మ ,నర్రె సురేష్, ఏనిగే మచ్చగిరి ,మల్లం లక్ష్మి, గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది మరియు పి .ఎస్.సి .ఎస్ .చైర్మన్ పి వెంకటేశ్వర్లు ,గ్రామంలో విద్యుత్ సమస్యలపై మరియు కొత్త పోల్స్ వీధిలైట్లు ఆన్ ఆఫ్ ఏర్పాట్లు థర్డ్ వైర్ 2.4 ఎవి 60 కరెంటు పోల్స్ నాటి ఉన్న పోల్స్ కు 14 పోల్స్ కేబుల్ కావాలి. అదనపు కొత్త పోల్స్ 26 రోడ్డు మధ్యలో ఉన్న పోల్స్ తీసి పక్కకు నాటే పోల్స్ 4 లూస్ లైన్ పోల్స్ 3 కాలిపోయిన కేబుల్ 600ఎ కావలసిందిగా వార్డువారిగా తిరిగి నిర్ణయించారు. కార్యక్రమంలో గ్రామ లైన్మెన్ శ్రీనివాస్, విష్ణు మరియు ఎ .ఎల్ .ఎం ,మహేష్ కాంట్రాక్టర్స్ పాల్గొన్నారు.